# సిసి రోడ్డు పనులు వేగవంతం చేయాలి : కలెక్టర్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి6,ప్రభాతవార్త :** జిల్లాలో జరిగే సిసి రోడ్ల అభివృద్ధి పనులు ఎక్కడా కూడా అగకుండా పూర్తి చేసి పూనులు పూర్తి అయిన వాటికి ఎఫ్‌టిఓ జనరేట్ చేయాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి సంబంధిత అధికారులకు ఆదేశించారు.బుధవారం ఉదయం పంచాయతీ రాజ్ ఇఇలు, డిఇలతో టెలికాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలో జరిగే సిసి రోడ్ల నిర్మాణ పనులు ఎక్కడా కూడా ఆగకుండా అనుకున్న అంచనాల మేరకు పూర్తి చేయాలని,పూర్తి అయిన వాటికి తప్పనిసరిగా ఎఫ్‌టిఓ జనరేట్ చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.గ్రామ పంచాయతీ బిల్డింగ్ నిర్మాణ పనులలో జాప్యం జరుగకుండా,ప్రతి గ్రామ పంచాయతీ బిల్డింగ్స్ ,స్కూల్ కాంపౌండ్ వాల్స్,కిచెన్ షెడ్స్ నిర్మాణ పనులు ఏవైతే ముందే ప్రారంభించి పెండింగ్ ఉన్న వాటిని సత్వరమే పూర్తి చేసి పూర్తి అయిన వాటికి తప్పనిసరిగా ఎఫ్‌టిఓ జనరేట్ చేయాలని అధికారులకు ఆదేశించారు.జిల్లాలో సిసి రోడ్లకు మంజూరైన నిధులతో అంచనాలను రూపొందించుకొంటూ సిసి రోడ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.టెలికాన్ఫరెన్స్‌లో పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌లు డిఈలు సంబందిత అధికారులు పాల్గొన్నారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## మైసిగండి మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు



**కడ్తాల్,మార్చి 06 ప్రభాతవార్త :** మండలం లోని మైసిగండి మైసమ్మ దేవాలయంలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు పోతుగంటి రాములు, మాజీ జాతీయ బిసి కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారితో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరంశ్రీ కాశి విశ్వేశ్వర వీరాంజనేయ స్వామి దేవాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రికను ప్రారంభించారు. రాంరెడ్డి, కడ్తాల్ మండల అధ్యక్షులు మాన్యనాయక్, ఎస్టీ మోర్చా అధికార ప్రతినిధి లక్ష్మణ్ నాయక్, ఆమనగల్ టౌన్ ప్రెసిడెంట్ శ్రీకాంత్‌సింగ్, రాష్ట్ర ఎస్టీమోర్చా కార్యవర్గ సభ్యులు శంకర్‌నాయక్, ఓబిసి మోర్చా కడ్తాల్ మండల అధ్యక్షులు మాలె శ్రీశైలంగౌడ్ పాల్గొన్నారు.



శక్తివందన్‌లో పాల్గొని మాట్లాడుతున్న రాష్ట్ర బీజేపీ నాయకురాలు ఈటల జమున

## బీజేపీతోనే మహిళ సాధికారత సాధ్యం

### పార్టీ నాయకురాలు ఈటల జమున

**ఘట్‌కేసర్ రూరల్, మార్చి 6, ప్రభాత వార్త:** మహిళా సాధికారత, స్వయం సమృద్ధి కొరకు గత పదేండ్లుగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కృషి చేస్తుందని బీజేపీ మహిళా మోర్చా నాయకురాలు ఈటల జమున అన్నారు. పోచారం మున్సిపల్ అన్నోజిగూడలోని ఎస్‌బీఆర్ గార్డెన్‌లో బుధవారం దేశ ప్రధాని నరేంద్ర మోడీ లైవ్ టెలికాస్ట్ శక్తి వందన్ కార్యక్రమం రాష్ట్ర బీజేపీ మహిళా మోర్చా కార్యదర్శి కోళ్లపూడి విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ నాయకురాలు ఈటల జమున మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గత పదేండ్లుగా ద్వాక్రా మహిళలకు అందిస్తున్న పథకాలు, ముద్ర రుణాలు తదితర అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు పి. విక్రం రెడ్డి, స్థానిక ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి కె. శోభా రాణి, జిల్లా కార్యదర్శులు ప్రగతి హైమారెడ్డి, కౌన్సిలర్ లక్ష్మిహంస, మాజీ సర్పంచ్ ఏనుగు కావేరి, పోచారం మున్సిపల్ నాయకులు సుజాత, భువన, లిఖిత, సరిత తదితరులు పాల్గొన్నారు.

## మూడున్నర కిలోల గంజాయి పట్టివేత

### బీటెక్ విద్యార్థుల అరెస్ట్



అన్నోజిగూడలో గంజాయి విక్రయిస్తూ పట్టుబడిన నిందితులతో ఎక్సైజ్ పోలీస్ అధికారులు

**ఘట్‌కేసర్ రూరల్, మార్చి 6, ప్రభాత వార్త:** ఇద్దరు బీటెక్ విద్యార్థులు గంజాయి విక్రయిస్తుండగా పోలీసులు దాదాపు మూడున్నర కిలోల గంజాయి పట్టుకున్న సంఘటన ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. గంజాయి విక్రయిస్తూ పట్టుబడిన ఇద్దరు బీటెక్ విద్యార్థులపై కేసు నమోదు చేసి కోర్టుకు రిమాండ్‌కు తరలించినట్లు ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీసులు తెలిపారు. సంఘటన వివరాలు ఇలా ఎక్సైజ్ పోలీసుల కథనం ప్రకారం ఉన్నాయి. పోచారం మున్సిపల్ అన్నోజిగూడ చౌరాస్తా వద్ద గల ఓ అపార్టుమెంటులో ఇద్దరు విద్యార్థులు ఆంధ్రప్రదేశ్‌లోని అరకు నుండి గంజాయి తెచ్చి ఇక్కడి పరిసరా ప్రాంతాల కళాశాల విద్యార్థులకు విక్రయిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అందుకున్న రంగారెడ్డి జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంటు అధికారులు గంజాయి విక్రయిస్తున్న ప్లాటుపై దాడి చేసి ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వారి వద్ద నుండి మూడున్నర కిలోల ఎండు గంజాయి పట్టుబడినట్లు పోలీసులు తెలిపారు. పట్టుబడిన నిందితులు ఇద్దరు ఇంజనీరింగ్ విద్యనభ్యసిస్తున్న విద్యార్థులుగా పోలీసులు తెలిపారు. ఘట్‌కేసర్ పరిసరా ప్రాంతాల్లో ఇంజినీరింగ్ కళాశాలలు అధికంగా ఉండటంతో గంజాయి ప్రియులకు గంజాయి విక్రయించడానికి బీటెక్ విద్యార్థులు ఏపీలోని అరకు నుండి గంజాయిని ఇక్కడికి తెచ్చి అధిక ధరకు విక్రయిస్తూ అక్రమార్జనకు పాల్పడుతున్నట్లు తెలిపారు. పట్టుబడిన ఇద్దరు నిందితులతో పాటు పట్టుబడిన మూడున్నర కిలోల గంజాయిని రంగారెడ్డి జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంటు సీఐ సుబాష్, బాల్‌రాజ్ టీం బృందం పట్టుకుని ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీసులకు అప్పగించినట్లు తెలిపారు. గంజాయితో పట్టుబడిన నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీసులు తెలిపారు.

## ధరణి సమస్యల పరిష్కారానికి గ్రామాల్లో రెవెన్యూ సిబ్బంది

**మొయినాబాద్, మార్చి 6,ప్రభాతవార్త :** ధరణిల్లో వచ్చినటువంటి సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సిబ్బంది గ్రామాల్లోకి వెళ్లి ధరణిలో పెండింగ్‌లో ఉన్నటువంటి సమస్యలను నేరుగా గ్రామపంచాయతీలోని ఎమ్మార్వో ,డిప్యూటీ ఎమ్మార్వోలు రెండు బృందాలుగా ఏర్పడి గ్రమాల వారీగా ధరణి సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టారు. మార్చి 1వ తేదీ నుంచి మైనమాత్ మండలంలోని ప్రతి గ్రామానికి ఉదయాన్నే వెళ్లి గ్రామాలలో భూ సమస ్యపట్ల ధరణిలో దరఖాస్తుచేసుకున్న ప్రతి ఒక్కరిని అక్కడికక్కడే సంబంధిత డాక్యు మెంట్ల పత్రాలను సేకరిస్తున్నారు. బుధవారం ధరణి సమస్యల పరిష్కారంలో బాగంగా మనవడు మండల తహసీల్దార్ గౌతమ్‌కుమార్ మాట్లాడుతూ మొయినాబాద్ మండల ఎమ్మార్వో ఆధ్వర్యంలో అజిత్‌నగర్ నాగిరెడ్డిగూడ గ్రామాలకు సంబంధించిన 52 ధరణి దఖాస్తులను డిప్యూటఎమ్మార్వో వినోద్‌కుమార్ 46 ఆధ్వర్యంలో హిమయత్ నగర్ దేవులపల్లి గ్రామాలకు సంబంధించినటువంటి దరఖాస్తులను పంచాయతీ కార్యలయ సమక్షంలో పరిశీలించడం జరిగింది.అదేవిధంగా రెవెన్యూ సిబ్బంది ధరణి సమస్యలపట్ల దరఖాస్తు చేసుకున్నటువంటి భూమిని కూడా వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్ఐలు రోజా చ ంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ బిఆర్ఎస్ కంచుకోటకు బీటలు

**ఎమ్మెల్యే మల్లారెడ్డి తీరుతో అయోమయంలో నాయకులు, పార్టీ శ్రేణులు**

**కాంగ్రెస్, బిజెపి వైపు నాయకుల చూపులు**

**మేడ్చల్, మార్చి 6. ప్రభాతవార్త :** మేడ్చల్‌కు కంచుకోటగా ఉన్న బిఆర్ఎస్ పార్టీలో లుకలుకలు మొదలవుతున్నట్లు ప్రచారం జరుగుతున్నది. మేడ్చల్ నియోజకవర్గంలో అత్యంత ప్రాధాన్యత ఉన్న బిఆర్ఎస్ పార్టీలో మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అనుసరిస్తున్న విచిత్ర దోరిణితో నాయకుల్లో అభద్రతా భావం నెలకొంది. దీంతో నాయకులు ఇతర పార్టీలో చేరడానికి సన్నద్ధమౌతున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు కాంగ్రెస్‌తో పాటు టిడిపికి గట్టి పట్టున్న మేడ్చల్ నియోజకవర్గంలో రాష్ట్ర ఏర్పాటు తర్వాత ఇతర పార్టీలకు చెందిన నాయకులు అసంఖ్యాకంగా అప్పట్లో టిఆర్ఎస్ బాట పట్టిన విషయం తెలిసిందే. గతంలో మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఐదు సంవత్సరాల హయంలో తన పట్టు సాధించుకోవడానికి అధికార బలంతో అన్ని పార్టీల నాయకులను నయాన్నో, బయాన్నో టిఆర్ఎస్ పార్టీలో చేర్చుకుని ఇతర పార్టీలకు మనుగడ లేకుండా చేశాడు. ఆ తర్వాత ఆయనకు టిఆర్ఎస్‌లో టికెట్ దక్కక అప్పటి మల్కాజ్‌గిరి ఎంపిగా ఉన్న ప్రస్తుత ఎమ్మెల్యే మల్లారెడ్డి టికెట్ కైవసం చేసుకుని ఎమ్మెల్యేతో పాటు ఏకంగా మంత్రి అయ్యారు. ఇంత వరకు బాగానె ఉన్నా అప్పట్లో పార్టీలో ఎలాంటి రెబల్స్‌తో పాటు నాయకత్వాన్ని విమర్శించే నాయకులు లేకపోవడంగమనార్హం. కాని మల్లారెడ్డి మంత్రి అయ్యాక సుధీర్‌రెడ్డిని పక్కన పెట్టడంతో పాటు ఆయన అనుచర వర్గాన్ని కూడ ఒక్కొక్కరిని దూరం పెట్టడంతో పార్టీలోనే అంతర్గతంగా వ్యతిరేకత నెలకొంది. కాని రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీకి గట్టి పట్టుండటం, మల్లారెడ్డికి అదిష్టానంతో అత్యంత సాన్నిత్యం కలిగి ఉండటంతో ఎవరు కూడ బయటకి మల్లారెడ్డిని (సుధీర్‌రెడ్డి తప్పు) ఢీ కొనే ప్రయత్నం చేయలేదు. ఈ క్రమంలో ఎన్ని కలకు సంవత్సరం ముందు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా భాద్యతలు చేపట్టిన తర్వాత మేడ్చల్ నియోజకవర్గ పర్యటనలో భాగంగా మల్లారెడ్డి అక్రమ ఆస్తులు కలిగి ఉన్నాడని విలేకరుల సమావేశాలు, పలు చానళ్ళల్లో ఇచ్చిన ఇంటర్వ్యూల్లో పేర్కొన్నారు. దీంతో రెచ్చిపోయిన మల్లారెడ్డి రేవంత్‌రెడ్డిని అప్పట్లో తీవ్ర స్థాయిలో దుర్భాషలాడటంతో పాటు రేవంత్‌రెడ్డికి జీవి తం తానేనని, ఆయన కూతురు వివాహనికి కూడ డబ్బులు ఇచ్చింది తానేనన్నారు. రేవంతనరెడ్డి ఓ పెద్ద బ్లాక్ మేయిలర్ అని, తనను ఎన్నో సార్లు బ్లాక్ మేయిల్ చేశాడని నేరుగా అన్ని చానళ్ళల్లో, పత్రికల్లో విమర్శలు గుప్పించి తనను ఆయన ఏమి చేయలేదని, కాంగ్రెస్ అధికారంలోకి రాదని తొడ గొట్టి సవాల్ విసిరారు. ఆ తర్వాత ఎన్నికల సమ యంలో మల్లారెడ్డితో పొసగకా మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్మన్ శరత్ చంద్రారెడ్డి, మేడ్చల్ ని యోజకవర్గ సీనియర్ నాయ కుడు, పార్టీలో మంచి పట్టు న్న వ్యక్తి నక్క ప్రభాకర్‌గౌడ్‌తో పాటు పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు కాంగ్రెస్ పార్టీలో చేశారు. అయిన ప్పటికిని మల్లారెడ్డి తన అర్ధ బలం, రాజకీయ చతురతతో కాంగ్రెస్ హవాలో కూడ సుమారు 35 వేల ఓట్ల మెజార్టితో ఎమ్మె ల్యేగా గెలుపొందారు. కాని రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ ఓడిపోవడంతో మల్లారెడ్డికి చెక్ పడింది. తాను గెలిచినా కూడ అధికారం లేకపోవడంతో ఇంతవరకు ఎదురే లేదను కున్న ఆయనకు కాంగ్రెస్ నాయకుల హవా ముందు తన గాలి వీచడం లేదని అర్థమైపోయింది. రేవంత్‌రెడ్డిపై ఒక ప్పుడు విరుచుకుపడ్డ మల్లారెడ్డి ఇప్పుడు ఆయనే ముఖ్య మంత్రి కావడంతో తన ఆస్తులు ఎలా కాపాడుకోవాలో తోచని స్థితిలో ఉన్నాడని స్వంత పార్టీ వారే అనుకోవడం గమనార్హం. దీంతో ఈ మధ్య కాలంలో తాను బిజెపి వైపా, కాంగ్రెస్ వైపా అని ఆలోచిస్తున్నట్లు ప్రముఖంగా వినిపిస్తుం ది. బిజెపిలో చేరి ఎంపి టికెట్ పొందాలనె ఆలోచనతో పావులు కదిపినా ఆ టికెట్ ఈటల రాజేందర్‌కు దక్కడంతో ఆశలు కాస్త అడియాశలు అయ్యాయి. ఇక కాంగ్రెస్‌లోకి వెళ్లే ప్రయత్నాలకు గతంలో తాను అనగదొక్కిన నాయకులు సుధీర్‌రెడ్డి, నక్క ప్రభాకర్ గౌడ్, మైనంపల్లి హన్మంత్‌రావు అడ్డుపడుతుండటంతో దిక్కుతోచని పరిస్థితి నెలకొందని నాయకులు గుసగుసలా డుతున్నారు. ఇదిలా ఉండగా తమ నాయకుడికే ఎటు పాలుపోకపోతే ఇక ఆయనను నమ్ముకుని ఉన్న తమకు భవిష్యత్‌లో దిక్కేంటని పలువురు ఆలోచనలో పడి పార్లమెంట్ ఎన్నికల లోపె పార్టీ పిరాయింపు ప్రయత్నాలు జరుపుతు న్నారు. బిజెపి పార్టీలో మల్కాజ్‌గిరి ఎంపీగా టికెట్ పొంది పోటీలో ఉన్న మాజీ మంత్రి ఈటల రాజేందర్ మేడ్చల్ మండలం లోని పూడూర్ ప్రాంతంలో ఉండటంతో ఆయన ఇక్కడి ప్రాంతానికి చెందిన తన పాత బిఆర్ఎస్ నాయకులను, తన అభిమానులను పార్టీలో చేర్చుకునే ప్రయత్నాలు జరుపుతున్నారు. ముఖ్యంగా ముదిరాజ్ సామాజిక వర్గాన్ని, మల్లారెడ్డికి వ్యతిరేకంగా ఉన్న రెడ్డి సామాజికవంగ్గాన్ని పలుమార్లు కలిసి పార్టీలోకి అహ్వానించినట్లు తెలుస్తుంది. దానికి పలువురు నాయకులు సుముఖత తెలిపినట్లు ప్రచారం జరుగుతున్నది.

### ఎమ్మెల్యే ఇలాక గుండ్లపోచంపల్లి నుండే పలువురు మార్టీ మారే అవకాశాలు ?

మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డికి కళాశాలల సామ్రాజ్యంగా, యూనివర్సిటీగా ఉన్న గుండ్లపోచంపల్లి మున్సిపల్ నుండి పలువురు బిఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు త్వరలోనే బిజెపిలో చేరనున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది. అందులో ముఖ్యంగా మల్లిఖార్జున్ ముదిరాజ్, రజితా వెంకటేష్, శ్రీలత శ్రీనివాస్‌రెడ్డితో పాటు పలువురు చేరనున్నారని ప్రచారం సాగుతున్నది. అదే విదంగా మేడ్చల్ జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు నందారెడ్డి, పూడూర్ గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపిపి నర్సింహరెడ్డి, రాయిలాపూర్ మాజీ సర్పంచ్ నర్మదా గోపాల్‌రెడ్డి, తూంకుంట మున్సిపాలిటీకి చెందిన పలువురు కౌన్సిలర్లు, బిఆర్ఎస్ మాజీ ప్రజా ప్రతినిధులు, నాగారం మున్సిపాలిటీకి చెందిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌తో పాటు ముఖ్య ప్రజా ప్రతినిధులు త్వరలో బిజెపిలో చేరనున్నట్లు ప్రచారం జరుగుతున్నది. అంతే కాకుండ ఈ నెల 9న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మేడ్చల్ సమీపంలోని కండ్లకోయలో ఐటీ పార్క్ పనుల ప్రారంభోత్సవాల కార్యక్రమంలో పాల్గొననుండగా మేడ్చ ల్‌కు చెందిన పలువురు జిల్లా స్థాయి నాయకులు, మండల ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రతినిధులు కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నట్లు తెలుస్తుంది.

## విఘ్నేశ్వర పూజతో బ్రహ్మోత్సవాలు ప్రారంభం



స్వామివారి సేవలో పాల్గొన్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

**కీసర,మార్చి6,ప్రభాతవార్త:** తెలంగాణాలోనే సుప్రసిద్ధ శైవక్షేత్రమైన కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వస్వార స్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు బుదవారం ఘనంగా ప్రారంభమయ్యాయి.ఆలయ చైర్మన్ దంపతులు తటాకం నాగలింగంశర్మ దంపతులు విఘ్నేశ్వర పూజతో బ్రహ్మోత్సవాలు ప్రారంభం చేశారు.మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా పుణ్యాహవచనం,ఋుత్విక్ వరణము,యాగశాల ప్రవేశం, అఖండ జ్యోతి ప్రతిష్టాపనము,సాయంత్రం 4 గంటలకు అగ్ని ప్రతిష్టాపన, భేరిపూజ, ధ్వజారోహణ,ద్వాత్రింశతి రాగాలాపన,హారతి,రాత్రి 7 గంటలకు మంత్రపుష్పం, పరాకస్తవం, తీర్థ ప్రసాద వినియోగము,రాత్రి 8 గంటలకు శ్రీ స్వామివారు కీసరగుట్ట నుండి కీసర గ్రామానికి బయలుదేరుట తదితర పూజా కార్యక్రమాలు జరిగాయి.

### స్వామివారి సేవలో ప్రముఖులు

కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుదవారం మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి,మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డిలు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం

**స్వామి వారి సేవలో ఎమ్మెల్యే మల్లారెడ్డి**

**స్వామివారికి పూజలు చేసి మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి**

వేదపండితులు ఎమ్మెల్యే మల్లారెడ్డికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామివారి ఆశీర్వచనాలు అందజేశారు.అనంతరం శాలువాతో సన్మానించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

### బ్రహ్మోత్సవాల్లో నేటి పూజా కార్యక్రమాలు

ఉదయం 9 గంటలకు రుద్రస్వాహకార హోమము,సాయంత్రం 4 గంటలకు బిల్వార్చన, 5 గంటలకు రుద్రస్వాహకార హోమము,రాత్రి 7 గంటలకు ప్రదోషకాల పూజ, హరతి,మంత్రపుష్పం,పరాకస్తవం,తీర్థ ప్రసాద వినియోగము,రాత్రి 8 గంటలకు శ్రీ స్వామివారు కీసర గ్రామం నుండి కీసరగుట్టకు విచ్చేయుట,రాత్రి 9.30 గంటలకు శ్రవణ నక్షత్రయుక్త తుల లగ్నమందు శ్రీ భవానీ శివదుర్గా సమేత రామలింగేశ్వరస్వామి వార్ల కళ్యాణ మహోత్సవం తదితర పూజా కార్యక్రమాలు జరుగుతాయి.



కీసరగుట్టలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల విఘ్నేశ్వర పూజలో పాల్గొన్న ఆలయ చైర్మన్ తటాకం నాగలింగంశర్మ దంపతులు



తహశీల్దార్ కార్యాలయంలో రికార్డులు పరిశీలిస్తున్నా జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

## ధరణి స్పెషల్ డ్రైవ్‌ను పరిశీలించిన అదనపు కలెక్టర్

**బంట్వారం, మార్చి 06 (ప్రభాత వార్త ) :** బంట్వారం మండల కేంద్రంలో కొనసాగుతున్న ప్రత్యేక ధరణి కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ బుధవారం సందర్శించి పరిశీలించారు. ప్రధానంగా ధరణి సమస్యలపై వచ్చిన ఫిర్యాదుల ు సత్వరమే పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రయత్యేక కార్యక్రమాన్ని కొనసాగించిన విషయం విదితమే. అందులో భాగంగా మండలంలో ఇప్పటివరకు ధరణిపై 260 వరకు ఫిర్యాదులు రాగ అవన్నీ గత కొన్నేళ్లుగా పెండింగ్ లో ఉన్నాయి. వాటిని ప్రస్తుతం అధికారులు సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు. తహశీల్దార్ కార్యాలయంలో అధికారుల పనితనాన్ని పరిశీలించారు. ప్రత్యేక కార్యక్రమలో ఇప్పటివరకు మండలలో ఫిర్యాదులలో కేవలం సగం మాత్రమే పరిష్కరించినట్లు అధికారులు చెప్పారు. త్వరగా మిగితా వాటన్నింటిని సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ సూచించారు. ఈయన వెంట స్థానిక తహశీల్దార్ ప్రవీణ్ కుమార్, ఆర్ ఐ విజయభాస్కర్, ఇతర సిబ్బంది ఉన్నారు.

## బ్రహ్మోత్సవాల జాతర క్యాంపు ప్రారంభం

**కీసర, మార్చి6, ప్రభాతవార్త:** కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా బదవారం కీసరగుట్టలో జాతర క్యాంపును గ్రేటర్ హైదరాబాద్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలోని అమ్ముగూడ, ఈసిఐఎల్, ఉప్పల్. ఘట్‌కేసర్, సికింద్రాబాద్, హకీంపేట్, రాణిగంజ్ ప్రాంతాలే కాకుండా వివి ప్రాంతాల నుండి బ్రహ్మోత్సవాలను ప్రత్యేక బస్సులను నడుపుతామన్నారు. మొత్తం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా 300 బస్సులతో ఆరు రోజుల పాటు మొత్తం 2 వేల ట్రిప్పులు నడిపి ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. ప్రయాణికుల రద్దీని బట్టి బస్సులను 24 గంటలు నడుపుతామన్నారు. మహిళలు మహాలక్ష్మీ పథకం కింద బ్రహ్మోత్సవాలలో సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ రీజనల్ మేనేజర్ ఖాన్, డిప్యూటి ఆర్ఎం శ్రీనివాస్, భీంరెడ్డి, డిపో మేనేజర్లు శ్రీనివాస్, కవిత, రాంమోహన్, భవభూతి, కండక్టర్లు మదూరి శ్రీనివాస్, ఆనంద్, సూపర్‌వైజర్లు, ఆర్‌టిసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



క్యాంపును ప్రారంభిస్తున్న వెంకటేశ్వర్లు

## హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం

### మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

**కొడంగల్,మార్చి 6ప్రభాతవార్త** గత ఎన్నికల్లో అమలుకు నోచుకోని అనేక వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రేస్ ప్రభుత్వం ఏర్పడి 90 రోజులు గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీలు పూర్తి చేయడం లేదని మాజీ ఎమ్మెల్యే ్య పట్నం నరేందర్‌రెడ్డి ఆరోపించారు. బుధవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతు కాంగ్రేస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని ఇచ్చిన గడువులోగా పూర్తి చేయాలని లేని పక్షంలో బీఆర్ఎస్ పార్టీ వార్‌కు సిద్దంగా ఉందని గుర్తు చేశారు.ఎన్నికలకు ముందు కాంగ్రేస్ నాయకులు బట్టివిక్రమార్క,కోమటిరెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డి తదితరులు ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా అమలు చేస్తామని ప్రజలకు హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఎన్నికలు ముగిసి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం కాంగ్రేస్ నాయకులు మాట మార్చి ఎల్ఆర్ ఎస్‌పై పలకు సిం అవుతున్నట్లు ఆరోపించారు.ఎల్ఆర్ ఎస్‌తో అక్రమంగా డబ్బు సంపాదించాలని కాంగ్రేస్ ప్రభుత్వం కుట్రలు చేస్తుందన్నారు.ఇటువంటి పప్పులు ఉడకవని,ఇచ్చిన హామీ మేరకు ప్రతి హామీని పూర్తి చేసేంతవరకు బీఆర్ పార్టీ ప్రజల పక్షాన పోరు చేస్తుందన్నారు.ప్రభుత్వ తీరును నిరసిస్తు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రవాప్తంగా నిరసనలు చేపడుతుందని, కొడంగల్ నియోజకవర్గంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ప్రభుత్వం ఏర్పడిన వెంటనే డిసెంబర్ 2 లోగా రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని,అలాగే రూ.4వేల పెన్షన్,తులం బంగారం మాటలు ఎక్కడికి పోయాయని వాటి ఊసే ఎత్తడం లేదని కాంగ్రేస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు.ఉచిత జీ3రో కరెంటు బిల్లులు అంటున్న ప్రబుత్వం 200 యూనిట్లు దాటితే మొత్తంగా పెద్ద మొత్తంలో బిల్లులు చెల్లించాల్సి వస్తుందన్నారు.రైతుబంధు కింద రూ.15వేలు ఎకరాకు ఇస్తామని 2,3 ఎకరాల వరకు ఇచ్చి చేతులు దులుపుకుందని ఆరోపించారు. సమావేశంలో దౌల్తాబాద్ జట్పీటీసీ కోట్ల మహిపాల్,దౌలా_బాద్ ఎంపీపీ విజయ్‌కుమార్,మున్సిపల్ కౌన్సిలర్ మధుసుదన్ యాదవ్, నాయకులు కోట్ల యాదగిరి,చాంద్‌పాషా,శేరి నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

## వర్గీకరణకు చట్టబద్ధత కోసం ఎఐసిసి, సిఎం రేవంత్‌రెడ్డి చర్యలు తీసుకోవాలి

సైఫాబాద్, మార్చి 6 ప్రభాతవార్త: మూడు దశాబ్దాలుగా పోరాటం చేస్తున్న మాదిగలకు ఎస్సీ రిజర్వేషన్‌ల వర్గీకరణకు పార్లమెంట్‌లో చట్టబద్ధత కోసం ఎఐసిసి, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని, తెలంగాణ మాదిగ హక్కుల దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు జన్ను కనకరాజుమాదిగ, జాతీయ అధ్యక్షుడు వేముల బలరాంమాదిగ, రాష్ట్ర అధ్యక్షుడు కొరిపల్లి శ్రీనివాస్‌మాదిగ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన దండోరా రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో వారు మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా సిఎం ఇచ్చిన హామీ ప్రకారం దళితులకు 12 లక్షల రూపాయలు డా.బి.ఆర్.అంబేద్కర్ అభయ హస్తం పథకం ద్వారా ప్రతి దళిత కుటుంబానికి ఇవ్వాలని, వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు మాదిగలకు రెండు సీట్లు కేటాయించాలన్నారు. ఈ సమావేశంలో కందుల సాయినాథ్, కొట్టె పద్మయ్య, సిలివేరు సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ న్యాయవాదులందరిని ప్రభుత్వ న్యాయవాదులుగా నియమించాలి

సైఫాబాద్, మార్చి 6 ప్రభాతవార్త: రాష్ట్ర హైకోర్టులో గత సంవత్సర కాలంగా ప్రభుత్వ న్యాయవాదులుగా, సహాయ న్యాయవాదులుగా, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్‌గా, సహాయ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్‌గా పనిచేస్తున్న ఎస్సీ, ఎస్టీ న్యాయవాదులందరిని రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ న్యాయవాదులుగా నియమించాలని మాదిగ రాజ్యాధికార పోరాట సమితి డిమాండ్ చేసింది. లేని పక్షంలో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తమ సత్తా చాటుతామని సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు తిమ్మన నవీన్‌రాజుమాదిగ హెచ్చరించారు. బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత హైకోర్టులో ఎస్సీ, ఎస్టీలకు ప్రభుత్వ న్యాయవాదులుగా పనిచేసుకోవడానికి అవకాశం కల్పించలేదని, గత 9 సంవత్సరాలుగా బిఆర్‌ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. మాదిగలను అడిషినల్ పిపిగా, అసిస్టెంట్ పిపిగా, జిపిగా, ఎజిపిగా నియమించాలని ఆయన డిమాండ్ చేశారు.

## మహంకాళీ కొత్త ఎసిపికి స్వాగతం, పాత ఎపిసీకి వీడ్కోలు



,బదిలీ అయిన మహంకాళీ ఎసిపి రవీందర్‌ను సత్కరిస్తున్న నూతన ఎసిపి సర్దార్‌సింగ్ పోలీసులు

బేగంపేట మార్చి 6,ప్రభాతవార్త : మహంకాళీ డివిజన్ ఏసీపీగా బాధ్యతలు నిర్వర్తించి తెలంగాణ స్టేట్ పోలీస్ అకాడమీకి బదిలీపై వెళుతున్న ఏసీపీ రవీందర్ కు పోలీసు అధికారులు, సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు.సీఐడీ నుంచి మహంకాళీ డివిజన్‌కు నూతన ఏసీపీ గా వచ్చిన సర్దార్ సింగ్‌కు పోలీసులు స్వాగతం పలికారు. బుధవారం సీఐడీ నుంచి మహంకాళీ డివిజన్ ఏసీపీ గా వచ్చిన సర్దార్ సింగ్‌కు గతంలో ఇక్కడ ఏసీపీగా పనిచేసిన రవీందర్ బాధ్యతలు అప్పగించారు.ఈ సందర్భంగా పలువురు పోలీసులు అధికారులు,సిబ్బంది బదిలీపై వెళుతున్న ఏసీపీ రవీందర్‌కు పూలు చల్లుతూ బరువెక్కిన హృదయాలతో వీడ్కోలు పలికారు.కొందరైతే ఆయన బదిలీపై వెళుతుండటంతో కంటతడి పెట్టారు. ఈ కార్యక్రమంలో మహంకాళీ ఇన్స్‌పెక్టర్ పరుశురాంతో పాటు ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇస్తాం

**సమాచార, రెవెన్యూ, హౌసింగ్‌శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి**



హెచ్‌యూజే డైరీ ఆవిష్కరిస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

హైదరాబాద్, మార్చి 6, ప్రభాతవార్త: అర్హులైన జర్నలిస్టులందరికీ త్వరలో ఇండ్ల స్థలాలు ఇస్తామని సమాచార, రెవెన్యూ, హౌసింగ్‌శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. బుధవారం ఆయన కార్యాలయంలో హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ డైరీని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హెచ్‌యూజే నాయకులు జర్నలిస్టుల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ జర్నలిస్టుల ప్రధాన సమస్య అయిన ఇండ్ల స్థలాల అంశం త్వరలోనే పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. జర్నలిస్టుల సీనియారిటీని బట్టి కేటగిరీలుగా విభజించి, అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇండ్ల స్థలం అందేలా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌యూజే అధ్యక్ష కార్యదర్శులు అరుణ్‌కుమార్, జగదీశ్వర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గండ్ర నవీన్, ట్రెజరర్ రాజశేఖర్, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు చంద్రశేఖర్, రాధిక, హెచ్‌యూజే ఉపాధ్యక్షులు రామకృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగవాణి, రమేష్, వీరేష్, విజయ, ప్రశాంత్ పాల్గొన్నార

## లష్కర్ జిల్లా ఏర్పాటు చేయాలి

సికింద్రాబాద్, మార్చి 6 ప్రభాతవార్తః లష్కర్ జిల్లా ఏర్పాటును కోరుతూ లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో బుదవారం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ లష్కర్ జిల్లా ఏర్పాటు కొరకు తనవంతుగా పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని, ఈ విషయం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సాధన సమితి సభ్యులు పాల్గొన్నారు.

## వడ్డెర కార్మికులకు అండదండగా వడ్డెర సంక్షేమ సంఘం

**రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య**



మృతిచెందిన వడ్డెర సంఘకార్మికుడు బొంత లింగయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న తెలంగాణ వడ్డెర సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య, పిల్ల మల్లేష్, సంఘ నాయకులు

కుత్బుల్లాపూర్, మార్చి 6 ప్రభాతవార్త: తెలంగాణలోని ఏ ఒక్క వడ్డెర కార్మికుడి కుటుంబానికి ఇబ్బందులు ఎదురైనా వడ్డెర సంక్షేమ సంఘం పూర్తి సహాయ, సహకారాలను అందిస్తుందని తెలంగాణ వడ్డెర సంక్షేమరాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య హామీఇచ్చారు. కార్వాన్‌కు చెందిన బొంత లింగయ్య గత 28న మరణించగా వారి కుటుంబానికి బాసటగా రూ.లు.10,000ఆర్థిక సహాయం సంఘ రాష్ట్ర నాయకులు పిట్ల మల్లేష్, యువజన నాయకులు కొమ్మరాజుల శేఖర్, శివరాత్రి వెంకటేశ్, దండుగుల మహేశ్, ఇరగదింట్ల రమేశ్, కార్వాన్ వడ్డెర సంఘ నాయకులు పి.చంద్రమౌళి, వి.వెంకటేశ్, రాజు, బి.శ్రీనుల ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించారు. ఈసందర్భంగా ఎత్తరి మారయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో వడ్డెరలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేకశ్రద్ధ వహించి విద్య, ఉపాధి, ఉద్యోగ అవకాశాలలో ప్రత్యేకప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తిచేశారు.

## బస్తీ సమస్యల పరిష్కారానికై కృషి చేస్తా

**ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్**



బస్తీ అధ్యక్షుడిని సత్కరిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

ముషీరాబాద్, మార్చి 6, ప్రభాతవార్త: ముషీరాబాద్ డివిజన్‌లోని బృందావన్ బస్తీ సమస్యల పరిష్కారానికై కృషి చేస్తానని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ హామీ ఇచ్చారు. బస్తీ వాసుల విజ్ఞప్తి మేరకు బుధవారం అధికారులతో కలసి బస్తీ సమస్యలపై ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా బస్తీ వాసులతో సమస్యలపై చర్చించారు. అనంతరం బృందావన్ బస్తీ అధ్యక్షునిగా ఎన్నికైన నాగులు యాదవ్‌ను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ యువనేత ముఠా జైసింహ, డివిజన్ అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి, మీడియా ఇన్‌చార్జి ముచ్చకుర్తి ప్రభాకర్, నాయకులు శివముదిరాజ్, గోరఖ్‌నాథ్, జీహెచ్‌ఎంసీ అధికారులు ఈఈ శ్రీనివాస్, డిఈ గీత, వాటర్ వర్క్స్ మేనేజర్ సాయికృష్ణ పాల్గొన్నారు.

## చట్టసభలలో మహిళా ప్రాధాన్యత పెరగాలి

**ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి**



మహిళలను సత్కరిస్తున్న సిరికొండ మధుసూదనాచారి, కళావిఎస్.జనార్దనమూర్తి

చిక్కడపల్లి, మార్చి 6 ప్రభాతవార్త: చట్టసభలలో మహిళా ప్రాధాన్యత పెరగాలని తెలంగాణ రాష్ట్ర శాసనసభ తొలి స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో గానసభ అధ్యక్షుడు కళావిఎస్. జనార్దనమూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో భిన్న రంగాలకు చెందిన ప్రముఖ మహిళలు కొమ్మజోసుల లలిత, సూరంపూడి శ్రీమణి, తాళ్ళపల్లి శోభారాణిలను సత్కరించి అభినందించారు. మహిళలు అన్ని రంగాలలో తమప్రతిభ కనపరుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గానసభ పాలకమండలి సభ్యురాలు భమిడి ఉషా తదితరులు పాల్గొన్నారు.

## 8న వీరాంజనేయ భవాని శంకర అయ్యప్ప సాయిబాబ దేవస్థానంలో ప్రత్యేక పూజలు

యూసుఫ్‌గూడ, మార్చి 6, ప్రభాతవార్త : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈనెల 8వ తేది శుక్రవారం వెంగళ్‌రావునగర్ జీటీఎస్ కాలనీ శ్రీ వీరాంజనేయ భవాని శంకర అయ్యప్ప సాయిబాబ దేవస్థానంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు.శుక్రవారం ఉదయమే అభిషేకము, ఉదయం 9 గంటలకు మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, రాత్రి 8 గంటలకు పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం రాత్రి 10 గంటలకు అభిషేకం నిర్వహిస్తున్నట్లు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆలయ చైర్మన్ చిన్నరమేష్, కార్యనిర్వాహణ అధికారి జయరామయ్య తెలిపారు.

**స్వరాజ్‌నగర్‌లో..** బోరబండ స్వరాజ్‌నగర్‌లో శ్రీ హరిహర క్షేత్రంలో మహాశివరాత్రి వేడుకలను శుక్రవారం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని కలవల సత్యనారాయణరావు తెలిపారు. శుక్రవారం ఉదయమే అభిషేకము, రాత్రి 10.30 గంటలకు శివపార్వతుల కళ్యాణం, రాత్రి 12 గంటలకు మన్యాస పూర్వక రుద్రాభిషేకం జరపడుతుందని పేర్కొన్నారు.

## కాంగ్రెస్, మజ్లిస్‌ల మధ్య ఎటువంటి ఒప్పందం లేదు

**పులిపాటి రాహుల్**

చార్మినార్, మార్చి 6 ప్రభాతవార్త : కాంగ్రెస్,మజ్లిస్ పార్టీలపై సోషల్ మీడియాలో వస్తున్న తప్పుడు ప్రచారాన్ని బహదూర్‌పుర అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పులిపాటి రాహుల్ ఖండించారు.రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ నెల 5వ తేదీ సాయంత్రం పాతబస్తీ అరుంధతీనగర్‌లో అంగన్‌వాడి కేంద్రం నూతన భవనాన్ని ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ తాను నిర్మిస్తున్న ఓవైసీ స్కూల్‌కు తీసుకెళ్లి అక్కడ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లటం జరిగిందని తెలిపారు.ఈవిషయంలో సోషల్ మీడియోలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని దీనిని ఖండిస్తున్నామని ఆయన తెలియజేశారు.ఎంఐఎం, కాంగ్రెస్ పార్టీల మధ్య ఎటువంటి ఒప్పందం లేదని,సోషల్ మీడియోలో తప్పుడు ప్రచారం చేస్తే చట్ట పరమైన కేసులు పెడతామని రాహుల్ తెలిపారు.

## అవినీతి నిర్మూలన ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త

అఫ్జల్‌గంజ్, మార్చి 6 ప్రభాతవార్త: ప్రభుత్వ కార్యాలయాలల్లో సామాన్య ఫౌరులకు సమస్యలను పరిష్కరించేందుకుగాను డబ్బులు అడుగుతున్నారని తెలంగాణ అవినీతి నిర్మూలన ఫౌండేషన్ అధ్యక్షులుగా నియమితులైన ఎన్.ఆర్‌లక్ష్మన్‌రావుగుప్త ఆరోపించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్య ప్రజలకు న్యాయం జరిగే విధంగా చూస్తానన్నారు.ది అవినీతి నిర్మూలన జాతీయ ఫౌండేషన్ నియమించినట్లు చెప్పారు.

## జీవ శాస్త్ర పరిశోధనలతో ఎంతో ఉపయోగం ఉంది

**ఉన్నత విద్యా మండలి వైస్ ఛైర్మన్ ప్రొఫెసర్ ఎస్.కె.మహమూద్**



మైక్రోబయాలజీ జాతీయ సదస్సుకు సంబంధించిన సావనీరును ఆవిష్కరిస్తున్న ప్రొఫెసర్ ఎస్.కె.మహమూద్, ప్రొఫెసర్లు భీమా, చాంద్‌పాషా

సైఫాబాద్, మార్చి 6 ప్రభాతవార్త: జీవ శాస్త్ర రంగాల్లో పరిశోధనలు చేస్తూ నూతన ఆవిష్కరణలు చేయడం వల్ల విద్యా, ఉపాధి రంగాల్లోనే అవకాశాలు కాకుండా సమాజ వికాసానికి ఎంతో ఉపయోగం లభిస్తుందని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్-ఛైర్మన్ ప్రొఫెసర్ ఎస్.కె.మహమూద్ చెప్పారు. మైక్రో బయాలజీ విభాగం ఆధ్వర్యంలో నిజాం కళాశాలలో 'ఇన్నోవేషన్స్ ఇన్ మైక్రోబియల్ బయోటెక్నాలజీ:పయనీరింగ్ ది ప్యూచర్' అనే అంశంపై రెండు రోజుల పాటు జరిగే జాతీయ సదస్సు బుధవారం ప్రారంభమైంది. ఈ సదస్సుకు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బి.భీమా అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఎస్.కె.మహమూద్ మాట్లాడుతూ మారుతున్న కాలానుగుణంగా ప్రపంచ పోటిని దృష్టిలో పెట్టుకుని విద్యార్థులే కాకుండా అధ్యాపకులు కూడా ఎప్పటికప్పుడు నూతనంగా ఆవిష్కరణలు చేయడానికి విద్యార్థులు-ఆధ్యాపకుల పరిశోధనలు కొనసాగించాలని సూచించారు. ఈ సదస్సులో కన్వీనర్ ప్రొఫెసర్ చాంద్‌పాషా, ప్రొఫెసర్ బుర్రి రంగారెడ్డి, ఎల్.వెంకటేశ్వర్‌రావు, ప్రొఫెసర్ గీతా శర్మ, డా.అంజురాజు, డా.దరావత్ సాంబశివరావు పాల్గొన్నారు.

## వివాదానికి దారితీసిన ఆందోళన

**ఎమ్మెల్యే, కార్పొరేటర్లకు డిసి కనీస మర్యాద ఇవ్వరా..?**



ధర్నాలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

అల్వాల్, మార్చి 6 ప్రభాతవార్త: ఎల్‌ఆర్‌ఎస్‌లను కాంగ్రెస్ ప్రభుత్వం ఉచితంగా చేయాలనే డిమాండ్‌తో బిఆర్‌ఎస్ పార్టీ చేపట్టిన ఆందోళన అల్వాల్‌లో ఎమ్మెల్యే వర్సస్ డిసిగా మారింది. బుధవారం ఉదయం సర్కిల్ కార్యాలయం వద్ద ఆందోళన కోసం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డితో పాటుగా ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్, కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబిత అనీల్ కిషోర్‌లుతో పాటుగా పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ధర్నా జరుగుతున్న సమయంలోనే డిసి శ్రీనివాస్ రెడ్డి కార్యాలయం ప్రధాన గేటు వద్దకు కారులో రావడం జరిగింది. కారు లోపలికి వెళ్ళే అవకాశం లేక పోవడంతో పక్కకు జరగాలని బిఆర్‌ఎస్ నేతలను ఆయన కోరారు. కారు దిగి వినతి పత్రం స్వీకరించాలని కార్యకర్తలు కోరినా డిసి పట్టించుకోలేదు. నలభై నిమిషాలు పాటు ఆయన అలాగే కారులోనే కూర్చుని ఉన్నారు. ఎమ్మెల్యేతో పాటుగా కార్పొరేటర్లు ఉన్నా కనీస మర్యాద డిసి ఇవ్వలేదని కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. వివాదం ముదిరి పాకాన పడుతున్న నేపథ్యంలో అల్వాల్ ఇన్‌స్పెక్టర్ రాహుల్ దేవ్ కల్పించుకుని ఇరు వర్గాలను సముదాయించారు.

**ఎల్‌ఆర్‌ఎస్‌ను ఉచితంగా చేయాల్సిందే: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. ఎన్నికలులో ఉచితంగా ఎల్‌ఆర్‌ఎస్‌లు ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చిన విషయాన్ని మరువరాదన్నారు. మల్కాజిగిరి నియోజకవర్గంలో ఆరు గ్యారెంటీలులో ఒక్కటి కూడా అమలుకు నోచుకోలేదని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం కృషి చేయాలి



కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి కార్యదర్శి అల్లం భాస్కర్, యాకుత్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి రవి రాజ్

చార్మినార్,మార్చి 6 ప్రభాతవార్త : రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పాటు పడుతున్నదని టిపిసిసి కార్యదర్శి అల్లం భాస్కర్,యాకుత్‌పుర అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కె.రవిరాజ్‌లు అన్నారు.యాకుత్‌పుర నియోజకవర్గం ఏ బ్లాక్ అధ్యక్షులు మామిడాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పలువురు మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన మహిళలకు వారు పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాతబస్తీలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయటానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శులు మామిడి కృష్ణ కుమార్,కోట్ల శ్రీనివాస్,గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ కమిటి ఉపాధ్యక్షులు రాజు యాదవ్,కాంగ్రెస్ నాయకులు కోట్ల లడ్డు,శశి యాదవ్,నళిని గౌడ్, మల్లిఖార్జున్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డిపోలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం



చార్మినార్, మార్చి 6 ప్రభాతవార్త : పాతబస్తీ ఫలక్‌నుమా ఆర్టీసీ డిపోలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమం జరిగింది.ఫలక్‌నుమా పోలీస్ స్టేషన్ ఎస్ఐ హాసీనా,డాక్టర్లు రుబీనా,అమీనా,మీర్జా హైమద్ అలీ బేగ్‌లు పాల్గొని మహిళా ఉద్యోగులను శాలువ కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ హాసీనా మాట్లాడుతూ నేడు మహిళలు అన్ని రంగాలలోను పాల్గొంటున్నారని తెలిపారు.కార్యక్రమంలో ఫలక్‌నుమా ఆర్టీసీ డిపో మేనేజర్ జాకీర్ హుస్సేన్, ఎటిఎం,ఎఈఎం, ఉద్యోగులు,సిబ్బంది పాల్గొన్నారు.

## సకల కళల సమ్మిళితం సమ్మేళనం హరికథ

**సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎ.రామలింగేశ్వరరావు**



కళాకృష్ణ, ఉమామహేశ్వరి దంపతులకు అక్కినేని లలితకళా పురస్కారం ప్రదానం చేస్తున్న జస్టిస్ ఎ.రామలింగేశ్వరరావు

రవీంద్రభారతి, మార్చి 6 ప్రభాతవార్త : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయ డాక్టరేట్ గ్రహీత, కేంద్ర ప్రభుత్వం చే పద్మశ్రీ పురస్కారం పొందిన దంపతులు నాట్యాచార్యుడు కళాకృష్ణ, హరికథా భాగవతారిణి ఉమామహేశ్వరిలాంటి మహోన్నత కళాకారులు మన తెలుగువారు కావడం తెలుగుజాతి అదృష్టమని, అక్కినేని శతజయంతి వేడుకల్లో భాగంగా వీరికి అక్కినేని లలితకళా పురస్కారం ప్రదానం చేయడం ఎంతో సబబుగా ఉందని సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, ఏపి పాఠశాల విద్యానియంత్రణ, పర్యవేక్షణ కమిషన్ చైర్మన్ జస్టిస్ ఎ.రామలింగేశ్వరరావు అన్నారు. తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణ ఆశీస్సులతో, యువకళావాహిని ఆధ్వర్యంలో అక్కినేని నాగేశ్వరరావు శతజయంతి వేడుకల్లో భాగంగా రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో సారిపల్లి కొండలరావు సభాధ్యక్షతన జరిగిన అక్కినేని లలితకళా పురస్కార ప్రదానోత్సవానికి హాజరయ్యారు.

## సుబ్రమణ్య స్వామి దేవాలయంలో మహా శివరాత్రి

**ఆలయ చైర్మన్ సంతోష్ యాదవ్**



ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేస్తున్న ఆలయ ధర్మకర్తలు సంతోష్ యాదవ్,చొల్లేటి రమేశ్ తదితరులు

కంటోన్మెంట్,మార్చి 6 ప్రభాతవార్త: కంటోన్మెంట్ వెస్ట్ మారేడ్‌పల్లిలో ప్రసిద్ధిగాంచిన శ్రీసుబ్రమణ్య స్వామి దేవాలయంలో ఈ నెల 7,8 తేదీల్లో మహా శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు ఆలయ చైర్మన్ సంతోష్ యాదవ్, ఆలయ ఈఓ అరుణ కుమారి, ట్రస్ట్ బోర్డు మెంబర్ చొల్లేటి రమేశ్ తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ గురువారం రుద్రహోమం, శివకళ్యాణం, ఈ నెల 8న మహా న్యాస పూర్వక రుద్రాభిషేకం, సంతత దారాభిషేకం, అర్చనలు, అష్టోత్తర 105 కళశాలతో అభిషేకం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు వేణుగోపాల్, భాస్కర్, గుజ నాగేందర్ యాదవ్, నర్సింగ్‌రావ్, పద్మజా, ప్రధాన అర్చకులు టీ.రాజేశ్వర శర్మ తదితరుల పాల్గొన్నారు. ఈ మహా శివరాత్రి వేడుకలకు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, కంటోన్మెంట్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి వెన్నెల గద్దర్‌లు ముఖ్య అతిధిగా విచ్చేయనున్నట్లు వారు తెలిపారు.

## సుల్తాన్‌బజార్ పోలీసు స్టేషన్ నూతన ఇన్‌స్పెక్టర్‌గా ఎస్.శ్రీనివాస్‌చారి

బేగంబజార్, మార్చి 6 ప్రభాతవార్త: సుల్తాన్‌బజార్ పోలీస్‌స్టేషన్ నూతన ఇన్‌స్పెక్టర్‌గా ఎస్.శ్రీనివాస్‌చారి నియమితులయ్యారు. ఇటీవల కమీషనరేట్ పరిధిలో జరిగిన ఇన్‌స్పెక్టర్ బదిలీల్లో భాగంగా ఇప్పటి వరకు ఇక్కడ పని చేసిన కొత్తపల్లి ముత్తు బదిలీ కావడంతో ఆయన స్థానంలో శ్రీనివాసాచారి భాద్యతలు చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నివర్గాల ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తున్న శాంతి భద్రతల పరి రక్షణకు తనవంతు కృషి చేస్తామన్నారు.

## కులాలకు సమ ప్రాధ్యానత కల్పించాలి



మహంకాళీ అమ్మవారి చిత్రపటాన్ని అందచేస్తున్న ప్రజా ఏక్తాపార్టీ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్‌గుప్త,నరేష్

బేగంబజార్, మార్చి 6 ప్రభాతవార్త: అన్ని మతాలను,కులాలకు సమ ప్రాధ్యానత కల్పించవల్సిన భాధ్యత పాలకులపై ఎంతైనా ఉందని ప్రజా ఏక్తా పార్టీ జాతీయ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్ గుప్త అన్నారు. గౌలిగూడ అమ్మవారి దేవాలయంలో ప్రజాఏక్తా పార్టీ జాతీయ అధ్యక్షులు బోనాలశ్రీనివాస్‌గుప్త చేతుల మీదుగా ప్రజాఏక్తాపార్టీ నాయకులు దూత్‌పాల నరేష్ అందచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి భక్తుడు నరేష్ డిజిటల్ లైట్లతో రూపొందించిన చిత్రపటాన్ని అందచేశారు. ఈకార్యక్రమంలో సురేష్‌గౌడ్,రాజు,అర్షద్ పాల్గొన్నారు.

## జిహెచ్‌ఎంసి స్టాండింగ్ కమిటీలో 14 అంశాలకు ఆమోదం

**మొదటి పేజీ తరువాయి..**

ఎంవోయూ చేసేందుకు కమిషనర్‌కు అనుమతిస్తూ ఆమోదం తెలిపింది ● ముసారంబాగ్ మూసి నదిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణంలో భాగంగా అలీకేఫ్, అంబర్‌పేట్ అలీకేఫ్ ,అంబర్‌పేట్ నడుంచి ముసారాంబాగ్ స్పైస్ రెస్టారెంట్ వరకు ,అలీకేఫ్ ఎక్స్‌రోడ్‌నుంచి అంబర్‌పేట్ బ్రిడ్జి అజామాబాద్ డివిజన్‌కు యుటిలిటీల షిఫ్టింగ్ కోసం అంచనా వ్యయం మొత్తం రూ. 3,97,32,391 లకు పరిపాలన అనుమతికి సిఫారసు చేస్తూ కమిటీ ఆమోదం తెలిపింది ● ఛీఫ్ ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ ద్వారా 31 ఆగస్టు 2023 నుంచి 40నవంబర్ 2023వరకు జిహెచ్‌ఎంసికి సంబంధించిన ఆదాయ, వ్యయ నివేదికను కమిటీ ముందు ఉంచారు ●ఎల్బీనగర్ సర్కిల్ బైరామల్ గూడ చెరువు నుంచి సరూర్‌నగర్ చెరువుకు వరకు వర్షను నీటికాలువ నిర్మాణానికి రివైజ్డ్ అంచనా మేరకు (రూ.588లక్షల) అదనంగా రూ.10.52లక్షల మొత్తం 598లక్షల మంజూరుకు కమిటీ ఆమోదం తెలిపింది ● జిహెచ్‌ఎంసి పారిశుద్ధ్యం, అడ్వర్టైజ్‌మెంట్‌పై రెండు అడ్‌హక్ కమిటీల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది.

## ముఖ్యమంత్రి పిఆర్‌ఓగా శ్రీనివాసరావు



కూకట్‌పల్లి జోన్ ప్రతినిధి, మార్చి 6, ప్రభాతవార్త : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజా సంబంధాల అధికారి (పిఆర్‌ఓ)గా సీనియర్ జర్నలిస్ట్ కూకట్‌పల్లి గోపాల్‌నగర్‌లో నివసించే వి.శ్రీనివాసరావు నియమితుల య్యారు. ఈ శ్రీనివాసరావు గత 20 ఏళ్ళకుపైగా జర్న లిస్ట్‌గా పనిచేస్తున్నారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండల, ఊట్లపల్లి గ్రామానికి చెందిన శ్రీని వాసరావు పలు టీవీ ఛానెళ్లలో రిపోర్ట్ ప్రజెంటర్‌గా పని చేశారు.

## పరీక్షల్లో ఫెయిల్ అవుతాననే మనస్థాపంతో ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య



ఎం. క్రిష్ణవేణి

కొంపల్లి, మార్చి 6, ప్రభాతవార్త : బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధి ప్రగతి నగర్‌లో ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్న ఎం.కృష్ణవేణి (19) ధరణి అపార్ట్‌మెంట్‌పై నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది. ఎస్సై మహేష్ తెలిపిన వివరాల ప్రకారం ఎం.మహలక్ష్మి, బాపిరాజుకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. రెండు సంవత్సరాల క్రితం నగరానికి వచ్చి ప్రగతి నగర్‌లో నివాసముంటున్నారు. ఇళ్ళల్లో పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. చిన్న కూతురు కృష్ణవేణి రెండు సంవత్సరాల క్రితం తూర్పు గోదావరి జిల్లా గవర్నమెంట్ కాలేజ్‌లో ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతుంది. ఒక సబ్జెక్ట్‌లో ఫెయిల్ అయ్యింది. అప్పటి నుంచి పరీక్షలు రాసినా పాస్ అవుతానో లేదో అనే మనస్థాపానికి గురై మానసికంగా బాధపడేది. ఈ నెల 5వ తారీకు రాత్రి 11 గంటల సమయంలో ఇంటి నుంచి బిల్డింగ్‌పైకి వెళ్ళి దూకి ఆత్మహత్య చేసుకుంది. తల్లి దండ్రుల సమాచారం మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై మహేష్ తెలిపారు.

# కొలిచిన వారికి కొంగుబంగారం

## ఆర్కపల్లి కాశీవిశ్వనాథుడు
## నేటి నుండి బ్రహ్మోత్సవాలు
## హాజరుకానున్న ప్రముఖులు

**మాడ్గుల,మార్చి 6,ప్రభాతవార్త:** కొలచిన వారికి కొంగు బంగారంగా పేరుగాచిన ఆర్కపల్లి కాశీవిశ్వే శ్వ ర వీరంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు గురువారం నుండి ప్రారంభం కానున్నాయని ఆయల కమిటీ చైర్మెన్ ఆకుతోట నర్సింహ్మగుప్త తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోనే శివరాత్రి కార్యక్రమంలో ఆర్కపల్లి కాశీవిశ్వేశ్వర వీరంజనేయ స్వామి ఆలయం ముందు వరుసలో ఉటుందన్నారు. రాజకీయాలకు అదితంగా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.ఆయలో శివలింగాని కాశీ విశ్వనాధు నుండి తీసుకరావడంతో కాశీనాధుడుగా పేరు వచ్చినట్లు తెలిపారు.

**నేటి నుంచి బ్రహ్మోత్సవాలు**

మాడ్గుల మండలంలోని ఆర్కపల్లిలో కాశీవిశ్వేశ్వర వీరంజనేయ ఆలయంలో గురువారం నుండి శనివారం వరకు శివరాత్రి బహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ, చైర్మెన్ ఆకుతోట నర్సింహ్మగుప్త, కమిటి సభ్యులు తెలిపారు.ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలో భాగంగా గణపతి పూజ,ధ్వజారోహణ, పుణ్యావచన కార్యక్రమం నిర్వహించి శుక్రవారం తెల్ల వారుజామున నాలుగు గంటల నుండి ఆలయంలో శివుడికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు అనంతరం మండపారాధన, స్వస్తివాచకం,హోమం నిర్వహించి మధ్యాహ్నం గ్రామస్థుల అందరు పాల్గొని శివుడికి 108 లీటర్ల ఆవు పాలతో ప్రత్యేక అభిషేకం చేస్తున్నట్లు వారు తెలిపారు.ఉపవాసం చేసిన భక్తులకు ఆలయ కమిటీ ఉపవాస విరమణ చేయడానికి పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహింస్తున్నట్లు తెలిపారు.

**జ్యోతిలింగాల ప్రత్యేక పూజలు**

కాశీవిశ్వేశ్వర వీరంజనేయ ఆలయంలో ఈ సంవత్సం ప్రత్యేకంగా జ్యోతిలింగాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.అయితే ఈ సంవత్సరం మహా శివరాత్రికి శనిత్రయోదశితో కూడిన మహాశివరాత్రి విశేషం. శనిత్రయోదశి మహాశివరాత్రి 12 పుష్కరాలకు ఒక్కసారి కలసిరావడంతో మహాశివరాత్రికి ప్రత్యేక ఉందని భక్తులు ప్రతి ఒక్కరు శివరాత్రి కార్యక్రమంలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.

**అర్ధరాత్రి శివపార్వతుల కళ్యాణం**

మండలంలోని ఆర్కపల్లిలో మహాశివరాత్రి సందర్భంగా శివపార్వతుల కళ్యాణంలో భాగంగా శుక్రవారం రాత్రి ప్రదూష పూజలు,ఎదుర్కోళ్ళు కార్యక్రమం నిర్వహించి అర్ధరాత్రి 11;55 నిమిషాలకు శివపార్వతుల కళ్యాణం నిర్వహిస్తారు. అనంతరం జాగరం చేసే భక్తులు తమ పేరుపై లక్కి డ్రాప్ ద్వార 250 మంది మహిళలకు చీరలు పంపిణీ నిర్వహిస్తారు. అనం తరం భక్తులు భజనలతో జాగరం చేస్తారు. శనివారం ఆలయంలో ఉన్న వీరంజనేయ స్వామికి ప్రత్యేకంగా ఆకుపూజ నిర్వహించిన అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. సాయంత్రం శివపార్వతుల పల్లకి సేవతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని కమిటీ సభ్యులు తెలిపారు.

## నేటి నుంచి మహాశివరాత్రి ఉత్సవాలు

**చౌడపూర్ మార్చి 6,ప్రభాతవార్త :** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మండల పరిధిలోని మందిపాల్ గ్రామ ఓంకారేశ్వర స్వామి దేవస్థానంలో ప్రతి ఏటా అత్యంత భక్తిశ్రద్ధలతో ,వైభవంగా నిర్వహించే శివరాత్రి ఉత్సవాలు గురువారం నుండి ప్రారంభమతున్నాయని ఆలయ ప్రధాన అర్చకులు మఠం రాజశేఖర్ తెలిపారు.అర్చకులు రాజశేఖర్ మాట్లాడుతూ....శివరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం ఉదయం నుండి ఆలయ ప్రవేశం,అఖండ దీపారాధనలతో కార్యక్రమాలు మొదలవుతాయని,శుక్రవారం శివరాత్రి పర్వదినాన రుద్రాభిషేకం, లక్ష భిల్వార్చన,సాయంత్రం ఎదుర్కొళ్లు,ఉమామహేశ్వర స్వామి వారి కళ్యానోత్సవ కార్యక్రమాలు ఉంటాయని,శనివారం ఊరేగింపు ,నంది కొల సేవ వంటి కార్యక్రమాలు ఉంటాయని భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని తెలిపారు.

## పేదింటి ఆడబిడ్డకు మూడు ప్రభుత్వ ఉద్యోగాలు

**యాచారం మార్చి6,ప్రభాతవార్త :** యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామానికి చెందిన గోరేటి లక్ష్మమ్మ సత్తయ్య నాల్గవ కుమార్తె గోరటి సరిత నిరుపేద కుటుంబంలో జన్మించి పెళ్లయిన అనంతరం కూడా భర్త కొప్పు గోపాల్ ప్రోత్సాహంతో మూడు ఉద్యోగాలు సాధించారు.గోరటి లక్ష్మమ్మ సత్తయ్య నిరుపేదలైన వారి పిల్లల చదువులలో వెనుకంజ వేయకుండా చదవిపించారు.గతంలో ఒతుకు దెరువు కోసం నందివనపర్తి నుండి బొంగులూరుకి వెళ్లారు అక్కడ సాధారణ పాఠశాలలో చదవించారు.2013లో అయ్యవారిగూడెం గ్రామానికి చెందిన కొప్పు గోపాల్‌కు ఇచ్చి పెళ్లి చేశారు.చదువుపై అసక్తి ఉన్న సరిత ఉన్నత చదువులు చదవి మంచి ఉద్యోగం సాధించాలని ఆయన ఎల్లవేళలా ప్రోత్సహిస్తూనే ఉండేవారు.భర్త ప్రోత్సహంతో ఇద్దరు పిల్లలు ఉన్న వారిని చూసుకుంటూ డిగ్రి పిజిలు పూర్తి చేసి పట్టు వదలకుండా ప్రభుత్వ ఉద్యోగమే లక్ష్యంగా చదువును కొనసాగించారు.2022 ఉద్యోగం నోటిఫికేషన్ పరీక్షలు రాసి మొన్న వెలువడిన ఉత్తర్వులలో ఆమె టిజిటి పిజిటి జూనియర్ లెక్చరర్ పోస్టులకు ఎంపికై విజయం సాధించారు.మ్యాథమెటిక్స్ కావడం వల్ల ఆమెకు అన్ని అనుకూలంగా మార్కులు వచ్చి లక్ష్య సాధనలో సులభంగా ఉద్యోగం సాధించారని పలువురు విద్యావంతులు పేర్కొంటున్నారు. నిరుపేద కుటుంబంలో పుటైన చదివే లక్ష్యంగా ఉద్యోగమే సాధన కోసం కష్టపడి పనిచేసే సాధించారు.

### నందిశ్వర ఆలయ ఉత్సవాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం



ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రికాను అందజేస్తున్న నాయకులు

**యాచారం మార్చి6,ప్రభాతవార్త :** యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో నందీశ్వరాలయంలో వెలిసిన నందిశ్వరునికి జరిపించే శివరాత్రి మహోత్సవాల సందర్భంగా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ముచ్చర్ల యాదగిరి,పోలోజు శివలింగా చారి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా అంగరంగ వైభవంగా మూడు రోజులు జరిగే కార్యక్రమానికి ఎమ్మెల్యే రావాలని కళ్యాణంలో పాల్గొనాలని స్థానికులు మాజీ ఎంపిపి రాచర్ల వెంకటేశ్వర్లు,పార్టీ మండల అధ్యక్షుడు ముస్కో సినిమా నరసింహ గ్రామస్తులు కోరారు.

## కోరిన కోరికలు తీర్చే సిద్దేశ్వరుడు
### ఆలయ నిర్మాణం కోసం విరాళాల సేకరణ
### ఆధ్యాత్మిక చింతనలో ముందుకు వస్తున్న భక్తులు



నర్సప్పగూడలో శివాలయం నిర్మాణం కోసం విరాళాలు సేకరిస్తున్న గ్రామ యువకులు

**నందిగామ, మార్చి6,ప్రభాతవార్త :** భక్తుల పాలిట కొంగుబంగారంగా విరాజిల్లుతున్న నందిగామ మండలం నర్సప్పగూడలో వెంకటగిరి కొండపై కొవ్వవైన శ్రీమల్లికార్జున స్వామి దేవాలయ నిర్మాణం కోసం నర్సప్పగూడ గ్రామ యువకులు భారీ సంఖ్యలో ఇంటింటికి తిరిగి విరాళాలు సేకరించడానికి నడుంబిగించారు. దేశభక్తితో పాటు దైవభక్తి కలిగి ఉండాలనే సదుద్దేశంతో తలపెట్టిన ఈ మహాయజ్ఞానికి గ్రామస్తుల నుంచి అపూర్వ స్పందన లభిస్తుంది. ఈ మహాయజ్ఞంలో చిన్నా పెద్ద ముసలి ముతకా వయో తారతమ్మ భేదం లేకుండా ముందుకు రావడం శుభ్రప్రదం.

## జయహో వీర్లపల్లి సైన్యం
### పాలమూరు ప్రజాదీవెన సభకు తరలిన నాయకులు



పాలమూరు ప్రజాదీవెన సభకు తరలివెళ్లిన కాంగ్రెస్ నాయకులు

**నందిగామ, మార్చి6,ప్రభాతవార్త :** పాలమూరు బిడ్డగా టిపిసిసి అధ్యక్ష పదవి చేపట్టి అనతి కాలంలోనే పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన యనమల రేవంత్‌రెడ్డి తొలిసారిగి పాలమూరు ప్రజాదీవెన సభకు విచ్చేసిన శుభ సందర్భంగా నందిగామ మండలం నుంచి భారీ సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు అభిమానులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. నందిగామ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జంగనరసింహులు ఆధ్వర్యంలో సుమారు 500 మందికిపైగా కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు తరలివెళ్లారు. పాలమూరుకు తరలివెళ్లన వారిలో ఎంపిటిసిలు చంద్రపాల్‌రెడ్డి దేపల్లే కుమారస్వామి గౌడ్, చంద్రపాల్‌రెడ్డి కాం గ్రెస్ సీనియర్ నాయులు పసుల బుచ్చయ్య మంకాల శ్రీశైలం బుగ్గ శ్రవణ్ మామిడిపల్లి నవీన్‌కుమార్ గౌడ్, బొమ్మగల నరసింహ సుదర్శన్ శివగల సతీష్, శివగల సుమన్ బి మహేష్ తడకల జంగయ్య పిట్లల రాములు తదితరులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు.

### నైట్ షిఫ్ట్‌లో పనిచేసేందుకు మహిళలకు అవకాశం

అమెజాన్‌ఇండియాహర్యానాలోని దాని పెద్ద సార్ట్ సెంటర్‌లో ఉమెన్ ఇన్‌నైట్ షిఫ్ట్‌ని ప్రారంభిస్తున్నామని ప్రకటించింది. అమెజాన్ ప్రస్తుత కార్యక్రమాలతో పాటు విన్స్ అనేది మహిళలకు సురక్షితమైన సహాయక పని వాతావరణాన్ని అందించేలా రూపొందించింది. వివిధ షిఫ్టలలో పని చేసేందుకు పురుషులు, మహిళలు ఇద్దరికి సమానా అవకాశాలు అందిస్తుంది.

## లక్ష్మీనరసింహ స్వామి జీవితచరిత్ర స్టేజి నాటకాన్ని ప్రారంభించిన శ్రీనివాస్‌యాదవ్



**తలకొండపల్లి, మార్చి6,ప్రభాతవార్త :** కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి జీవిత చరిత్ర స్టేజీ నాటకం మూడు రోజులపాటు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయుడు సిల్ శ్రీనివాస్‌యాదవ్ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంఆ శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ అంతరించిపోతున్నకళలను ప్రోత్సహిస్తూ విరాళంగా 10,000ల నగదును ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి నిర్మాహకులు నారాయణ ఎంపిటిసి అంబాజీ మాజీ సర్పంచ్ బాలకృష్ణ మాజీ ఉపసర్పంచ్ అజీజ్ విష్ణువర్దన్ యాదవ్ పెంటయ్య గౌడ్ శ్రీరామ్ లింగం కృష్ణయ్య విజయ్ గోవర్దన్‌గౌడ్ ఖేఖర్ శ్రీకాంత్ మల్లేష్ యాదయ్య పాండు బాలస్వామి శ్రీను కృష్ణయ్య తదితరులు పాల్గొనా న్నరు.

## నర్కూడలో సిసిరోడ్డు నిర్మాణానికి రూ.15 లక్షలు మంజూరు



రోడ్లను పరిశీలిస్తున్న దృశ్యం

**శంషాబాద్, మార్చి6,ప్రభాతవార్త :** శంషాబాద్-షాబాద్ రహదారి నుంచి నర్కూడ గ్రామంలోని కచేరి వరకు సిసి రోడ్డు నిర్మాణకోసం 15లక్షల రూపాయలు మంజూరు అయినట్లు శంషాబాద్ జడ్పిటిసి నీరటి తన్విరాజు ముదిరాజ్ తెలిపారు. రాజేంద్రనగర్ ఇంజనీరింగ్ విభాగం డి ఈ సంజీవరెడ్డితో కలిసి బుధవారం ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. నర్కూడ పాత గ్రామపంచాయతీ కార్యాలయం వరకు నిర్మించనున్న ఈ రోడ్డుకు స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ 15 లక్షలు మంజూరు చేయించారని తన్విరాజుముదిరాజ్ తెలిపారు. రోడ్డు పక్కన ఉన్న ఆరుగులు ఇతర చిన్న చిన్న నిర్మాణాలను వెంటనే తొలగించాలని ఆదేశించారు. గ్రామపంచాయతీ సెక్రటరీ శ్రీకాంత్‌గౌడ్ స్థానిక టిఆర్ఎస్ పార్టీ నాయకులు రోడ్డు నిర్మించే స్థలాన్ని పరిశీలించారు.

## స్ఫటిక లింగేశ్వరాలయంలో వార్షికోత్సవ పూజలు షురూ
### హాజరైన ఎమ్మెల్యే మల్లారెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, మార్చి 6, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ పరిధిలోని శ్రీ స్ఫటిక లింగేశ్వరాలయంలో ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా బుధవారం ధ్వజారోహణ కార్యక్రమం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డి పాల్గొని ఆలయంలో పూజలు చేశారు. ఆలయంలో ధ్వజాన్ని ఆరోహణ చేసి వార్షికోత్సవ పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బి. కొండల్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్ బద్దం మమత రాణి, ఆలయ ధర్మకర్త చెర్కు బద్రీనారాయణ సరితా గౌడ్, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు ఎం. సురేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, బద్దం జగన్‌మోహన్ రెడ్డి, సామల బుచ్చిరెడ్డి, ఆముదాల మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మపల్లి భూములను కాపాడాలి



తహసీల్దార్‌కు ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

**శంషాబాద్, మార్చి 6, ప్రభాత వార్త:** నర్కూడ గ్రామపంచాయతీ పరిధిలో అమ్మపల్లి గ్రామ సర్వేనెంబర్ 19/17, 19/21, 19/24, 19/23దేవాలయ భూములు ఉన్నాయని గుండాల విశ్వనాథ్ పర్వతం బలవంత్ పర్వతం ప్రభ దన్నాడ ప్రభాకర్ రెవెన్యూ అధికారులకు బుధవారం ఫిర్యాదు చేశారు. కొందరు భూకబ్జాదారులు అమ్మపల్లి దేవాలయానికి చెందిన భూములను అక్రమించడానికి కుట్ర పన్నుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. నర్కూడ రెవెన్యూ రెవెన్యూ సరిహద్దులు పక్కపక్కన ఉండడంతో దీనిని ఆసరాగా చేసుకుని అక్రమార్కులు కబ్జాకు తెరలేపుతున్నారని తెలిపారు.



ఉపాధ్యాయ బృందంతో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం

## అలరించిన స్వపరి పాలన దినోత్సవం

**ఆమనగల్లు, మార్చి, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణంలోని ఆమనగల్ గ్రామర్ హైస్కూల్‌లో విద్యార్థులు బుధవారం స్వపరి పాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల యాజమాన్యం స్వపరి పాలన దినోత్సవం ఏర్పాటు చేయగా విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు భోధించి ఆకట్టుకున్నారు. స్వపరిపాలనలో చిన్నారులు సంప్రదాయ దుస్తులతో ముస్తాబై పాఠశాలకు హాజరై కనువిందు చేశారు. వేషధారణలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. చైర్మన్ బికుమాండ్ల ప్రధీప్‌కుమార్, కరస్పాండెంట్ అవ్వారి శివలింగం, డైరెక్టర్స్ ఆమనగంటి సంజీవ్‌కుమార్, కోట్ల వెంకటేశ్‌లు పర్యవేక్షణలో విద్యార్థులు స్వయంపాలన నిర్వహించారు. స్వపరిపాలన సంధర్బంగా పాఠశాల్లో సందడి నెలకొన్నది. విద్యార్థుల తల్లిదండ్రులతోపాటు ఇతరులు విచ్చేసి చిన్నారుల ప్రతిభా పాటవాలను కొనియాడారు. కాగా స్వయంపాలనలో విద్యాధికారిగా ఈ.నిహారిక, సీఈఓగా విగ్నేష్, కలెక్టర్‌గా హర్షవర్ధన్, డీఈఓగా సాయిప్రతీప్‌రెడ్డి, డిప్యూటీ డీఈఓగా అక్షయ, ఎంఈఓగా యశ్వశ్ర, ప్రిన్సిపాల్‌గా రుఘుపతి, నాగిళ్ళ సుధీప్‌లు వ్యవహరించారు. అనంతరం పాఠశాల ఆవరణలో ముగింపు సమావేశంలో ఒకరోజు ఉపాధ్యాయబృందానికి బహుమతులు అందజేశారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పాఠశాల ఉపాధ్యాయ బృందం సుమతీ, సమ్రీన్, ఆసియా, రమాదేవి, నిఖిత, జయలక్ష్మీ, పూజ, సునీత, సరస్వతి తదితరులు ఉన్నారు.

## పీర్ల మాన్యం భూములను కాపాడండి



తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ముస్లీం కుటుంబీకులు

**ఆమనగల్లు, మార్చి, ప్రభాతవార్త:** ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని పీర్ల మాన్యం భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని పలు ముస్లీం కుటుంబాలు వివిధ శాఖల అధికారులకు వినతిపత్రం అందజేశారు. తహశీల్దార్ లలిత, మున్సిపాలిటీ కమీషనర్ వసంతలను ఎండి ఫకృద్దిన్,మూసామియా వారసత్వ కుటుంబ సభ్యులు కలుసుకుని వినతిపత్రం అందజేశారు. ఆమనగల్లు శివారులోని సర్వేనెంబర్లు 1-1 అ.ఏ, సర్వేనెం 1-2అ సర్వేనెంబర్లు 108, 109, 110, 111 పీర్ల భూములు ఉన్నాయని, వారసత్వం నుండి తమ కుటుంబానికి చెందిన భూములను అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని వారు కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో మోహానోద్దిన్, గౌసోద్దిన్, మోహీద్దిన్, గౌసోద్దిన్, ఫక్రుద్దిన్, షర్ఫుద్దిన్, రెహనా బేగం, సేక్ హమీద్, షేక్ అలీలు ఉన్నారు.

## శాంతిభద్రతల పరీరక్షణకు కృషి : ఇన్‌స్పెక్టర్

**షాబాద్, మార్చి 6, ప్రభాతవార్త :** శాంతిభద్రతల పరీరక్షణకు అధిక ప్రాధాన్యం ఇస్తానని షాబాద్ ఇన్స్పెక్టర్ బి.కాంతారెడ్డి అన్నారు. నార్సింగ్ ట్రాఫిక్ పీఎస్‌లో విధులు నిర్వహిస్తున్న బి.కాంతారెడ్డి బదిలీపై షాబాద్ పోలీస్ ఇన్స్పెక్టర్‌గా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. షాబాద్ ఇన్స్పెక్టర్‌గా పనిచేసిన యాదయ్య గౌడ్ జీనోమ్ వ్యాలీ పీఎస్‌కు బదిలీ చేశారు. ఈసందర్భంగా బి.కాంతారెడ్డి మాట్లాడుతూ.... చట్టాన్ని అమలు పరుస్తూ ప్రజలకు న్యాయం చేయడమే పోలీసుల ప్రథమ కర్తవ్యమన్నారు. శాంతిభద్రతల పరీరక్షణకు కృషి చేస్తానన్నారు. తాను ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

## శివనామస్మరణతో మార్మోగిన సంకేపల్లిగూడ



పూజలు చేస్తున్న స్వాములు, నాయకులు

**షాబాద్, మార్చి 6, ప్రభాతవార్త :** మండల పరిధిలోని సంకేపల్లిగూడ గ్రామంలో వెంకటయ్యగౌడ్ స్వామి ఏర్పాటు చేసిన ద్వాదశ జ్యోతిర్లింగ మహాపడిపూజ కన్నుల పండువగా బుధవారం జరిగింది. శివస్వాములు పాడిన పాటలు మంత్రముగ్దుల్ని చేసింది. ఈపూజా కార్యక్రమంలో ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య, మాజీ సర్పంచ్ దర్శన్, మాజీ ఉపసర్పంచ్ రాజేందర్‌రెడ్డి, గ్రామస్థులు జగదీశ్వర్‌రెడ్డి, జంగయ్య, శ్రీనివాస్, జంగారెడ్డి, అంజిరెడ్డి, రఘు, స్వాములు ఉన్నారు.

## స్పీచ్, ఫిజియోథెరప్పీ, మహిళలకు సన్మానాలు

**ఘట్‌కేసర్, మార్చి 6, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌లోని దివ్యాంగుల పునరావాస కేంద్రంలో బుధవారం మనోప్రగతి శిభిరం నిర్వహించారు. ఈసందర్భంగా దివ్యాంగ పిల్లలకు స్పీచ్‌థెరప్పీ, ప్రత్యేక విద్య, ఫిజియోథెరప్పీ నిర్వహించారు. నైబర్‌హుడ్ కేంద్రంలో మహిళా దినోత్సవం సందర్భంగా వికలాంగ మహిళలు, గ్రామపంచాయతీ మహిళా కార్మికులకు శాలువాలు కప్పి సన్మానించారు. వికలాంగులకు అన్ని విధాలా ప్రయోజనం కల్గించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎపీఎం తావుర్యానాయక్, సీసీ శివశంకర్, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు జ్యోతి, ఎన్‌హెచ్‌సీ అధ్యక్షులు రవి, రజిని, భార్గవి, సీఆర్‌పీ, నైబర్‌హుడ్ సెంటర్ అధ్యక్షులు నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.



ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో మహిళ దినోత్సవ వేడుకలను జరుపుకుంటున్న మహిళలు

## మహిళను మరిస్తే మనుగడే శూన్యం

- షాద్‌నగర్ డిపోలో మహిళాదినోత్సవ వేడుకలు
- మహిళ కండక్టర్లకు ప్రశంసా పత్రాలు అందజేత

**షాద్‌నగర్, మార్చి 6, (ప్రభాతవార్త) :** సృష్టికి ప్రతిరూపమైన మహిళలను మరిస్తే మనుగడే శూన్యమవుతుందని అనాదిగా ఎందరో మహానుభావులు, కవులు స్త్రీ మూర్తి యొక్క గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెపపుతునే ఉన్నారు. ఈనెల 8న మహిళాదినోత్సవం రోజునే మహాశివరాత్రి రావడంతో షాద్‌నగర్ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో బుధవారమే మహిళాదినోత్సవ వేడుకలను నిర్వహించారు. డిపో మేనేజర్ ఉష ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి డీప్యూటీ డీఎం అండ్ హెచ్‌ఓ విజయలక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్టీసీ ప్రాంగణంలో మహిళ ప్రయాణీకులు, ఆర్టీసీ మహిళ సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులతో కలిసి కేక్ కట్ చేసి ఒకరిఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా డీప్యూటీ డీఎం అండ్ హెచ్‌ఓ మాట్లాడుతూ... మహిళలు మారుతున్న కాలానికి అనుగుణంగా అన్నిరంగాల్లో రాణించాలని అన్నారు. ఉన్నత శిఖరాలను అదిరోహించిన మహిళలు తోటి మహిళలకు ఆదర్శంగా నిలిచి వారి ఉన్నతికి కృషి చేయాలన్నారు. అనంతరం మహిళ సిబ్బంది, కండాక్టర్లకు డీపో మేనేజర్ ఉషతో కలిసి ప్రశంసా పత్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది, మహిళ ప్రయాణీకులు తదితరులు పాల్గొన్నారు.

## జాకారంలో జ్యోతిర్ముడి



పూజ కార్యక్రమంలో పాల్గొన్న శివభక్తులు

**జిల్లెడు చౌదరిగూడ, మార్చి 06,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని జాకారం గ్రామంలో బుదవారం శివస్వాముల జోయతిర్ముడి కార్యక్రమాన్ని గురుస్వామి కమ్మరి భూపాలచారి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 40రోజులగా శివమాలలు ధరించిన శివభక్తులు శ్రీ శ్రీశైలమల్లికార్జున స్వామి దేవాలయానికి బయలు దేరుతున్నట్లు తెలిపారు. దేవాలయంలో స్వామివారి ధర్శణం చేసుకుని మాళ విసర్జన నిర్వహిస్తున్నట్లు ఆయన పెర్కోన్నారు. ఈ కార్యక్రమంలో శివస్వాములు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులు ఎవ్వరికి భారం కావద్దు



నూతన కమిటి సభ్యులకు నియామకపు పత్రాలను అందజేస్తున్న జిల్లా అధ్యక్షుడు మధుసుదన్‌రావు

**జిల్లెడు చౌదరిగూడ, మార్చి 06,(ప్రభాతవార్త):** వయస్సు పైబడిన వృద్దులు ఎవ్వరికి భారం కాకుండ ఉండాలని తెలంగాణ ఆల్ సినియర్ సిటిజన్ అసోషియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మధుసుదన్‌రావు అన్నారు. బుదవారం జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో నూతన కమిటిని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో అనేక మంది పిల్లలు తమ తల్లిదండ్రులపై దురుసుగ వ్యవహారిస్తున్నారని అన్నారు. తల్లిదండ్రులు వృద్యప్యంలో ఉండడం ఆస్తులు ముందుగానే పిల్లల పేరున చేయడం వల్లన వారు తల్లిదండ్రులను పట్టించుకోవడం లేదని అన్నారు. ఆస్తులు కొంత మేరకు తల్లిదండ్రులు వద్ద తప్పని సరిగా ఉంచుకోవాలని పెర్కోన్నారు. అలాగె వృద్దులను ఎవ్వరు కేడ అవమానపరచడానికి విలు లేదని తెలిపారు. అనంతరం నూతన కమిటిని ఏకగ్రీవంగ ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బస్వరాజ్, గౌరవ అధ్యక్షుడిగా బాలకిష్టయ్య, ఉపాధ్యక్షుడిగా వేమారెడ్డి, కార్యదర్శిగా రాంచంద్రయ్యలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సత్యయ్యగౌడ్, నర్సింహులు పాల్గొన్నారు.

## దాతల సేవలు మరువలేనివి



సుబ్రహ్మణ్యంని సన్మానిస్తున్న డిఎల్‌పిఓ సాంబిరెడ్డి

**కీసర,మార్చి6,ప్రభాతవార్త:** దాతల సేవలు మరువలేనివని మేడ్చల్ జిల్లా డిఎల్‌పిఓ సాంబిరెడ్డి అన్నారు.బుధవారం కీసరగుట్ట మహశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో పారిశుద్య నిర్వహణకు సహకరిస్తూ ప్రముఖ పారిశ్రామిక వేత్త మణ్యం కంపెనీ సుబ్రహ్మణ్యం పారిశుద్య కార్మికులకు జాతరలో చెత్త సేకరణకు 75 డ్రమ్ములు,పారిశుద్య కార్మికుల బోజనాల కోసం 21 క్వింటాళ్ల బియ్యం విరాళంగా అందజేశారు.ఈ సందర్బంగా మణ్యం కంపెనీ సుబ్రహ్మణ్యంను డిఎల్‌పిఓ శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ గ్యామ,కీసర గ్రామ ప్రత్యేక అధికారి నందకిషోర్,ఎంపిఓ వినూత్నరెడ్డి,పంచాయతీ కార్యదర్శి గంగన్న, సురేష్‌రెడ్డి,నాయకులు కందాడి హనుమంత్‌రెడ్డి, మోహన్‌రెడ్డి,రాజా,శ్రీనాథ్‌రెడ్డి,సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్, టిడిపి, బీఆర్ఎస్‌ల నుంచి బిజెపిలో చేరికలు

**ఘట్‌కేసర్, మార్చి 6, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన కాంగ్రెస్, టిడిపి, బీఆర్ఎస్‌పార్టీల కార్యకర్తలు బిజెపిలో చేరారు. ఘట్‌కేసర్ మండల బిజెపి అధ్యక్షులు చలువాది ప్రవీణ్‌రావు ఆధ్వర్యంలో మాజీ మంత్రి ఈటల రాజేందర్ సమక్షంలో బిజెపిలో చేరారు. ఈటల రాజేందర్‌ను మల్కాజ్‌గిరి పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించడంతో బిజెపిలో చేరుతున్న వారి సంఖ్య పెరుగుతున్నదని ప్రవీణ్‌రావు తెలిపారు. ఈసందర్భంగా ఎదులాబాద్, ఘణాపూర్, కొర్రెముల, ప్రతాపసింగారం గ్రామాల నుంచి కాంగ్రెస్, టిడిపి, బీఆర్ఎస్ పార్టీలకు గుడ్‌బై చెప్పి ఈటల నివాసానికి వెళ్లి చేరగా కషాయం కండువాలు కప్పి బిజెపిలోకి ఆహ్వానించారు. సహకార సంఘం మాజీ డైరక్టర్ కంట్లం చెన్నప్ప, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల మురళీ, సుంకరి బాలు, వేముల జనార్ధన్‌గౌడ్, బి.మహేశ్‌గౌడ్, నాగరాజ్, ప్రభాకర్, భాస్కర్, వికాస్, ధీరజ్ తదితరులు బిజెపిలో చేరారు.

## రేపటినుండి చేవెళ్లలో మహా శివరాత్రి జాతర మహోత్సవాలు

**చేవెళ్ల, మార్చి 6 ప్రభాతవార్త :** ఈ నెల 8వ తేది నుండి 14వ తేది వరకు మహా శివరాత్రి జాతర మహోత్స వాలు నిర్వహించడం జరుగుతాయని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు ఓ ప్రకటనలో తెలుపుతూ...శుక్రవారం సాయంత్రం 4 గంటలకు శ్రీ లక్ష్మివెంకటేశ్వరస్వామి కళ్యాణం, 9వ తేదిన స్వామి వారికి అభిషేకం, అర్చనలు, రాత్ర 10 గంటలకు దోపోత్సవం, అశ్వవాహన సేవ, మహాశివరాత్రి ప్రత్యేక కార్యక్రమాలు, స్థానిక శివాలయంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉదయం 7:30 గంటలకు గణపతి పూజ, పుణ్యాహవాచనం, అభిషేకం, కలశస్థాపన, ఉదయం 9 గంటలకు రుద్రస్వాహాకారం, వాహనం, మధ్యాహ్నం 1 గంటలకు కుంభపూర్ణాహుతి, తీర్థప్రసాద వితరణ, రూ.1,116 చెల్లించిన వారు పైన చూపబడిన అన్ని కార్యక్రమములయందు పాల్గొనవచ్చున్నారు. రాత్రి 12 గంటలకు గ్రామ భక్తులచే లింగోద్భవ కాలమున రుద్రాభిషేకం, రూ. 2516లు చెల్లించినచో స్వామివారి కళ్యాణ ఉత్సవం, మహాశివరాత్రి రోజున పాల్గొనవచ్చున్నారు. 14వ తేదిన గురువారం అఖండహారతి, ఉత్సవ సమాప్తం, సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతములు జరిపించబడుతాయన్నారు. కావున భక్తులందరూ పాల్గొని స్వామి వారి సేవలందు పాల్గొని స్వామివారి అనుగ్రహమునకు పాత్రులు కావాలని కోరారు

## ధరణి స్పెషల్‌డ్రైవ్‌ను సద్వినియోగం చేసుకోవాలి కమిటీ సభ్యులు కోదండరెడ్డి



మండలంలో తహసీల్దార్ గోపాల్ తో కలిసి ధరణి ప్రక్షాల కార్యక్రమన్ని పరిశీలిస్తున్న కమిటీ సభ్యులు యం కోదండరెడ్డి, మాజీ శాసనసభ్యులు కెఎల్ఆర్

**కందుకూరు, మార్చి 6, ప్రభాతవార్త:** ధరణి సమస్యలతోపాటు రెవెన్యూ సమస్యల పరిష్కారం నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని రైతులు ఆందోళన చెందవద్దని ఈ విషయంలో అధికార యంత్రాంగం రైతులలో ఉన్న అందోళనలను నివృత్తి చేయాలని ధరణి ప్రక్షాళన కమిటి సభ్యులు ముదిరెడ్డి కోదండరెడ్డి పేర్కొన్నారు, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేట్టిన ధరణి స్పెషల్ డ్రైవ్ కార్యక్రమన్ని బుదవారం మాజీ శాసనసభ్యులు మహేశ్వరం కాంగ్రేస్ పార్టీ ఇన్‌చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డితో కలిసి మండల తహసీల్‌దార్ కార్యాలయంలో పరిశీలించారు. ఈ విషయమై కార్యాలయం వద్దకు వచ్చిన రైతులతో సమస్యలపైన అరాతీశారు. తహసాల్దార్ గోపాల్‌తోను మాట్లాడారు. ఈ విషయమై అయన మాట్లాడుతు రైతులు ఎదుర్కొంటున్న భూసమస్యలపైన నేరుగా మండల తహసీల్దార్ కార్యాలయంలో దరకాస్తు చేసుకోవచ్చని తెలిపారు. గత ప్రభుత్వం రెవెన్యూ సమస్యల పరిష్కారంకోసం చేపట్టిన ధరణి కార్యక్రమం లోపభూయిష్టంగా ఉండిందని దానివలన రైతులు అనేక ఇబ్బందుల పాలైనారని అందోళనలకు గురైనారన్నారు. రైతులు ఎదుర్కొంటున్న ధరణి సమస్యలతోపాటు ఇతర భూసమస్యల పరిష్కారంకోసం సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రేస్ ప్రభుత్వం స్పెషల్‌డ్రైవ్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి మాజీ ఫ్లోర్‌లీడర్ ఏనుగు జంగారెడ్డి. క్రిష్టానాయక్, అందుగుల సత్యనారాయణ. సత్తు వెంకట్‌రాంరెడ్డి, మదన్‌పాల్‌రెడ్డి, అప్జల్‌బేగ్, రాణాప్రతాప్‌రెడ్డి, సరికొండజగన్, సుధాకర్‌రెడ్డి, శ్రీదర్, పాల్గొన్నారు.

## ఓటు హక్కుపై విద్యార్ధులకు అవగాహన



అకులమైలారం ఉన్నతపాఠశాలలో ఓటు హక్కు ప్రాదాన్యత పైన విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

**కందుకూరు, మార్చి 6, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగం కల్పించిన ఓటు అత్యంత విలువైనదని ప్రజా స్వామ్యాన్ని కాపాడుతుందని ఓటు హక్కును వినియోగించుకోవడం రాజ్యాంగాన్ని కాపాడుకోవడం అందరి బాద్యతగా గుర్తించాలని అకులమైలారం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఎన్నికల రిటర్నింగ్ అధదికారి యం అరుణ కుమారి పేర్కొన్నారు. బుదవారం అకులమైలారం ఉన్నతపాఠశాలలో ఎన్నికలనమూనా ఓటుహక్కు వినియోగం అన్న అంశంపైన విద్యార్థులలో అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా పాఠశాల విద్యార్థులలో సూపర్‌లీడర్ ఎన్నిక కార్యక్రమాన్ని ఎన్నికల ప్రక్రియకు అనుగునంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో పోటీ అభ్యర్తులతోపాటు నోటా ను ఉపయోగించారు. ఈనప్రక్రియలో రిటర్నింగ్ అధికారి సమక్షంలో విద్యార్యులు సామాన్య ప్రజలు, ఉపాద్యాయులు ఓటర్లుగా ఓటు హక్కును ఉపయోగించుకున్నారు. ఒట్ల లెక్కింపు అనంతరం స్కూల్ లీడర్‌గా జి సాత్విక్ ఎన్నికైనట్లు ప్రకటించారు. 18 సంవత్సరాలు నిడిన యువతీ యువకులకు ఓటు హక్కు వస్తుందని అయితే ఓటు హక్కును వినియోగించుకోవడంలో యువత మొగ్గ చూపడంలేదన్నారు. ఈ విషయాలను తమ ఇంటివద్దఉండే పెద్దలతో చర్చించాలని ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాల ఉపాద్యాయులు వనజకుమారి, శ్రీనివాస్, రోజారాణి, భాస్కర్, వెంటేశం, పరుశురామ్, శ్రావణి, నిరంజన్, పాల్గొన్నారు.

## సైబర్ నేరాలు, డ్రగ్స్ నివారణపై అవగాహన

**ఘట్‌కేసర్, మార్చి 6, ప్రభాతవార్త:** విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ ఎస్.సైదులు అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ మైసమ్మగుట్టలోని సాంఘిక సంక్షేమ వసతి గృహంలో కమ్యూనిటీ పోలిసింగ్ కార్యక్రమం నిర్వహించారు. స్వాతంత్ర సమరయోధులు, భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్.అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాళ వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా విద్యార్థులకు సైబర్ నేరాలు, మత్తు పదార్థాల నివారణపై అవగాహన కల్పించారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. మొబైల్‌ఫోన్‌లో వినియోగించే సోషల్ మీడియాపై జాగ్రత్తగా వ్యవహరించాలన్నిరు. ఈకార్యక్రమంలో ఘట్‌కేసర్ ఎస్ఐలు శేఖర్, శ్రీకాంత్, హస్టల్ నిర్వహకులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ఆసుపత్రులు నియామనిబంధనలు పాటించాలి

### - షాద్‌నగర్ పట్టణ సీఐ ప్రతాప్‌లింగం
### - డాక్టర్లు కావాలని చంపారు : ఐఎంఏ
### - 99.9 శాతం పేషంట్లను బ్రతికించడానికే ప్రయత్నం చేస్తాం : డాక్టర్లు

**షాద్‌నగర్, మార్చి 6, (ప్రభాతవార్త) :** తెలంగాణ వైద్య విధాన పరిషత్ ద్వార ఏర్పాటు చేసిన నియామ నిబంధనలు ఆసుపత్రుల నిర్వాహకులు తప్పనిసరిగా పాటించాలని షాద్‌నగర్ పట్టణ సీఐ ప్రతాప్‌లింగం ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యలకు సూచించారు. బుధవారం ఐఎంఏ తాలూకా అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక ఐఎంఏ భవనంలో సంఘ సంస్కర్తలు, పట్టణ ప్రముఖులు, లాయర్లు, పోలీసులు, డాక్టర్లు తదితరులతో కలిసి ముఖ్య సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి షాద్‌నగర్ పట్టణ సీఐ ప్రతాప్‌లింగం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ మధ్య కాలంలో ప్రైవేటు ఆసుపత్రుల వద్ద నెలకొంటున్న సంఘటనలు బాధాకరమైన విషయమని ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు లీగల్‌గా వెళ్లడం మంచిదని ఆయన అన్నారు. నేటి సమాజంలో డాక్టర్ల సేవలు ఎంతో అవసరమని, ఒక సర్జరీ చేసేటప్పుడు వారి మైయిండ్ చాలా ప్రశాంతంగా ఉండేలా చూసుకోవాల్సిన అవసరం ఉంటుందని అన్నారు. అదేవిధంగా ఆసుపత్రులలో ట్రిట్‌మెంట్ చేసేటప్పుడు పెషెంట్ చనిపోతే కేవలం ఒక్కరినే బాధ్యులను చేయొద్దని, అటూ పెషెంట్ తరుపున ఉన్నవారి వాదనాలు, ఇటూ ఆసుపత్రి యాజమాన్యం వాదనాలు విన్న తరువాతనే సరియైన వార్తలు వ్రాయాల్సిన బాధ్యత జర్నలిస్టులపై ఉంటుందని ఆయన సూచించారు. ఆసుపత్రి వారే తప్పు చేస్తే వారిపై లీగల్‌గా చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందని, వారి సర్టిఫికేట్‌ను రద్దు చేయించవచ్చునని ఆయన తెలిపారు. ఆందోళనలు చేయడం వల్ల ఆసుపత్రుల వద్ద ఇతర పెషెంట్లు చనిపోతే ఆ బాధ్యత ఎవరు వహిస్తారని ఆయన ప్రశ్నించారు. అదేవిధంగా ఐఎంఏ డాక్టర్లు మాట్లాడుతూ... డాక్టర్ వృత్తి చేపట్టిన ప్రతి ఒక్కరు 99.9శాతం పెషెంట్లను బ్రతికించడానికే ప్రయత్నం చేస్తారు తప్ప ఎవరు కూడా చనిపోవాలని ట్రిట్‌మెంట్ చేయరని వారు అన్నారు. క్రిటికల్ పోజిషన్‌లో ఉన్న పెషెంట్లు ఆసుపత్రులకు వస్తే వారిని సరియైన వైద్యం అందించడానికి డాక్టర్లు చాలా కృషి చేస్తారని, ఆలాంటి సమయంలో డాక్టర్లపై చాలా ఒత్తిడి ఉంటుందన్నారు. సరియైన సమయంలో క్రిటికల్ కేసులు చేపట్టకపోతే చాలా మంది చనిపోయే ప్రమాదం ఉంటుందన్నారు. ముఖ్యంగా ఒక పెషెంట్ చనిపోతే తప్పు మొత్తం డాక్టరే చేశారని కొంత మంది కావాలని డాక్టర్లపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని, ఇలాంటి చర్యలు మానుకొని తమ వైపు కూడా ఒక్కసారి ఆలోచించాలని వారు ఈ సందర్భంగా కోరారు. అవసరమైతే కేసులు పెట్టి న్యాయపరంగా వెళ్లాలని తమ తప్పు ఉంటే న్యాయస్థానమే తమపై చర్యలు తీసుకుంటుంది కాని ఇలా నిందలు వేయడం, బ్లాక్‌మెయిల్ చేయడం సబబు కాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా సమయంలో సహితం ఎంతో మంది డాక్టర్లు తమ ప్రాణాలు లెక్కచేయకుండా కేవలం ప్రజలను బ్రతికించాలనే లక్ష్యంతోనే విధులు నిర్వహించారని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డాక్టర్లు సాయిబాబ, దిలీప్‌చంద్ర, నాగిరెడ్డి, రమేష్ బండారి, ఐఎంఏ తాలూకా సెక్రటరీ కె.కార్తీక్, ట్రెజరర్ కృష్ణచైతన్య, వైస్ ప్రసిడెంట్ విజయలక్ష్మీ రాథోడ్, జాయింట్ సెక్రటరీలు డాక్టర్ గణేష్, డాక్టర్ వంశీ, డాక్టర్ శ్రీనివాస్, స్టేట్ కౌన్సిల్ మెంబర్లు డాక్టర్ చందులాల్, డాక్టర్ నాగవర్ధన్‌రెడ్డి, సమాజ సేవకులు లక్ష్మణ్, లాయర్లు, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీఐ ప్రతాప్‌లింగం

# ఎంసిపల్లిలో రైతునేస్తం కార్యక్రమాన్ని ప్రారంభించిన..మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్

### ఎంసిపల్లిలో రైతునేస్తం కార్యక్రమాన్ని ప్రారంభించిన..మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ ..జిల్లా స్థాయిలో రైతు నేస్తం..రైతువేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం ప్రారంభం వీడియోకాన్ఫరెన్స్‌లో సిఎం రేవంత్‌రెడ్డి

**శామీర్‌పేట, మార్చి 6, ప్రభాతవార్త**

మూడుచింతలపల్లి మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో రైతునేస్తం కార్యక్రమాన్ని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ ప్రారంభించారు. బుధవారం మూడుచింతలపల్లి రైతువేదికలో జిల్లా స్థాయిలో రైతునేస్తం–రైతువేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసందానం కార్యక్రమాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ విచ్చేసి ప్రారంభించారు. అయితే నగరంలోని సచివాలయం నుంచి ముందుగా రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, వ్యవసాయ ఉన్నతాధికారులతో కలిసి రైతునేస్తం కార్యక్రమాన్ని 110నియోజకవర్గాలకు సిఎం ప్రారంభించారు. సిఎం రేవంత్‌రెడ్డి రైతులను ఉద్దేశించి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రసంగించగ ఎంసిపల్లి రైతువేదిక నుంచి మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్, రైతులు పాల్గొని వీక్షించారు. దీనిలో భాగంగ జిల్లా స్థాయిలో మేడ్చల్ నియోజకవర్గంలోని మూడుచింతలపల్లి మండల రైతువేదికలో రైతునేస్తం కార్యక్రమాన్ని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ ప్రారంభించారు. సిఎం రేవంత్‌రెడ్డి ప్రసంగాన్ని రైతువేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు వినిపించటం జరిగింది. ఆ తరువాత ఈ సందర్భంగ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగ ఉంటుందన్నారు. రైతులకు పంటల సాగు కోసం, రైతుల సమస్యల పరిష్కారానికి, చేయూత కోసం రైతు నేస్తం కార్యక్రమంలో రైతువేదికల నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వ్యవసాయ నిపుణులచేత సలహాలు, సూచనలు, పరిష్కార మార్గాలు పొందటానికి వీలు ఉండేలా రైతునేస్తం కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. రానున్న రోజుల్లో వ్యసాయం సాంకేతికపరంగ మరింత అవగాహన పొందటానికి ఆధునిక వ్యవసాయ పద్దతుల ద్వారా సేద్యం చేయటానికి రైతువేదికల నుంచి వీడియో కాన్ఫరెన్స్‌ద్వారా వ్యవసాయ నిపుణులు, ఉన్నతాధికారుల నుంచి సలహాలు, సూచనలు, పరిష్కారాలకు మార్గం తెలుసుకోవటానికి దోహపడుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ పేర్కొన్నారు. పంటల సాగుకు వ్యవసాయ పరికరాలు (యాంత్రీకీకరణకు) సబ్సిడీపై పొందటానికి, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు మందులు, ఎరువులు, పరికరాలు, విత్తనాలు అన్నింటిని రైతులకు సమాచారం అందించటానికి, క్షేత్రస్థాయిలోనూ పంటల గురించి పొలాల నుంచి కూడ తెలుసుకోవటానికి వీడియోకాన్ఫరెన్స్ రైతువేదికలు (రైతునేస్తం) దోహదపడనున్నట్లు ఆయన వివరించారు. రైతులు పంటలు నష్టపోకుండ రైతుభీమా అవకాశం ప్రభుత్వం కల్పిస్తుందని ఆయన అన్నారు. రైతువేదికలు–రైతునేస్తం వీడియో కాన్ఫరెన్స్‌లను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి మేరిరేఖ, మేడ్చల్ ఎడిఎ వెంకట్రామరెడ్డి, ఎంసిపల్లి మండల వ్యవసాయ అధికారిణి కృష్ణవేణి, శామీర్‌పేట మండల వ్యసాయ అదికారి సిహెచ్ రమేష్, పలు మండలాల వ్యవసాయ అధికారులు, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్, సొసైటీ చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, మాజీ చైర్మన్ వంగ పెంటారెడ్డి, మాజీ జడ్పీటిసి పి.బాలేశ్, డైరక్టర్ ఎల్.నర్సింలుగౌడ్, జె.విష్ణు, మరికొందరు, వైస్‌ఎంపిపి ఎం.శ్రీనివాస్‌రెడ్డి, నియోజకవర్గంలోని వివిధ మండలాల వ్యవసాయ అధికారులు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్, మేడ్చల్ ఎ.బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జి.వేణుగోపాల్‌రెడ్డి, రాష్ట్ర హాజ్‌కమిటీ నూతన మెంబర్ ఎండి ముజీబ్, ఎంపిటిసిలు అఖిలేశ్‌రెడ్డి, డి.సాయిబాబు, మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు బి.నర్సింలుయాదవ్, వై.శంకర్‌గౌడ్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ బి.జగన్నాధం, మండలాల కాంగ్రెస్ నాయకులు ఎం.మహేందర్‌యాదవ్, డి.వెంకటేశ, ఎన్.విష్ణుగౌడ్, బి.కిషోర్‌యాదవ్, వి.అశోక్, పి.బాలనర్సింహ్మా, జి.భస్వారెడ్డి, యు.వెంకటేశ, నర్సింలు, పలువురు కాంగ్రెస్ నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



సిఎం రేవంత్‌రెడ్డి ప్రసంగాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ వీక్షిస్తున్న దృశ్యం, పాల్గొన్న మేడ్చల్ నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్, చైర్మన్ ఆర్.మదుకర్‌రెడ్డి, వైస్‌ఎంపిపి శ్రీనివాస్‌రెడ్డి, డిఎఒ మేరిరేఖ

## చేవెళ్ల పార్లమెంట్ బిఎస్పీ,బీఆర్ఎస్ ఉమ్మడి అభ్యర్థిగా బీఎస్పీ రాష్ట్రనేత విజయార్య క్షత్రియకు ఛాన్స్

**చేవెళ్ల, మార్చి 6 ప్రభాతవార్త :** చేవెళ్ల పార్లమెంట్ బీఎస్పీ, బీఆర్ఎస్ ఉమ్మడి అభ్యర్థిగా బరిలోకి దిగే ఛాన్స్ బీఎస్పీ రాష్ట్రనేత విజయార్య క్షత్రియకు ఉన్నట్లు సమాచారం. విజయార్య క్షత్రియ మలిదశ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు, నాటి ఉద్యమనేత నేటి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, అలాగే టీజాక్ చీఫ్ ప్రొఫేసర్ కోదండరామ్ ప్రత్యేక శిష్యుల్లో ఒకరుగా ఉన్నావారు. తెరాస పార్టీలో చేరకుండా ఇన్నాళ్లు నమ్మిన బహుజన సిద్ధాంతాన్ని వదలకుండా బీఎస్పీ పార్టీ ఎదుగుదలలో ఇన్నాళ్లు పనిచేశాడు. 2018లో చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జిగా పనిచేశాడు. బీఎస్పీ పార్టీ పక్షాన 2019 లోక్ సభ ఎన్నికల్లో బీఎస్పీ అభ్యర్థిగా పోటీచేసి ఓడిపోయినటువంటి వ్యక్తి. 2019 నుండి నేటి వరకు బీఎస్పీ పార్టీ నిర్మాణం పోరాటం ప్రచారంలో చాలా క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. బీఎస్పీ పార్టీలో అత్యంత కీలకనాయకులుగా అనతికాలంలోనే ఎదిగాడు. పార్టీలో సహజ నాయకులుగా బహుజన బ్రాండ్‌గా గొప్ప పెరుడించారు. స్వయంగా రాజకీయ వ్యూహకర్తగా, రాజకీయ మేధావిగా ప్రజలకు తెలిసినవాడు అలాగే డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ బీఎస్పీ పార్టీలో చేరిన తరువాత బీఎస్పీ తెలంగాణ రాష్ట్ర చీఫ్ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కుడిబుజంగా పేరున్నటువంటి వ్యక్తి. నిన్నటి బీఎస్పీ, బీఆర్ఎస్ పొత్తు కుదర్చుటంలో కీలక పాత్ర పోషించినటువంటి, పార్టీలో బీఎస్పీ రాష్ట్ర ఎన్నికల వ్యవహారాల నిర్వహణ కమిటీ చైర్మన్, బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవీ బాధ్యతల్లో ఉన్నటువంటి విజయార్యక్షత్రియ బీఆర్ఎస్, బీఎస్పీ కూటమి తరుపున చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిగా బరిలోకి దిగే ఛాన్స్ ఎక్కువగా ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో బీఎస్పీ పార్టీలో అలాగే బీఆర్ఎస్ పార్టీ అంతర్గతంగా చర్చలు మొదలయ్యాయి. విజయార్య క్షత్రియ కట్టర్ బహుజన వాది. బహుజనోద్ధరణకోసం ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పూలే సాహు అంబేద్కర్ కాన్షిరాం భావజాలం వ్యాప్తిలో అలుపెరగని పోరాటం చేశారు. నేడు బీఎస్పీ తెలంగాణ రాష్ట్రంలో కీలకనేతగా పార్టీలో సౌమ్యుడుగా మృధుభాషిగా అలాగే సైద్ధంతిగా విభేధించుకునే ప్రతిపక్ష పార్టీలకు సింహ స్వప్నంగా ఎదిగిన గొప్ప నాయకులు. చేవెళ్ల పార్లమెంట్‌లోని అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లల్లో గొప్ప క్యాడర్‌ను బీఎస్పీ సైన్యాన్ని తయారు చేసిన చరిత్ర విజయార్య క్షత్రియ సొంతం. విజయార్య అన్ని కులమత వర్గాల్లో మంచిపేరు ఉంది.

## ఆకట్టుకున్న టీఎల్ఎం మేళా

**కొడంగల్, మార్చి 6ప్రభాతవార్త** మండల పరిధిలోని పాతకొడంగల్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం టీఎల్ఎం మేళా నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్దులకు తెలుగు గణితం, ఆంగ్లంలకు సంభందించిన అవరోహణ ఆరోహణ స్ధాన విలువలు, అగ్ని పర్వతం నమూనా గుణింతల పోటీలు నిర్వహించారు. టీఎల్ మేళా పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్దులకు పాఠశాల ప్రధానోపాద్యాయులు క్రాంతికుమార్, ఉపాద్యాయురాలు సంధ్య బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో విద్యార్దులు పాల్గొన్నారు.

## రాష్ట్ర హాజ్ కమిటీ మెంబర్‌గా ఎండి ముజీబుద్దీన్ నియామకం

**శామీర్‌పేట, మార్చి 6, ప్రభాతవార్త** రాష్ట్ర హాజ్ కమిటీ మెంబర్‌గా ఎండి ముజీబుద్దీన్ (ముజీబ్) (శామీర్‌పేట) నియమితులయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయనను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. బుధవారం శామీర్‌పేట గ్రామానికి చెందిన మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు, రాష్ట్ర కాంగ్రెస్ మైనార్టీ సెల్ కోఆర్డినేటర్ ఎండి ముజీబ్ రాష్ట్ర హాజ్ కమిటీ మెంబర్‌గా నియమితులు కావటం పట్ల పలువురు కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేసి ఘనంగ సన్మానించారు. గతంలో శామీర్‌పేట గ్రామపంచాయతీ వార్డుమెంబర్‌గా, జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మన్‌గా పనిచేశారు. ఇక కాంగ్రెస్ పార్టీ పరంగ మండల, జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ ప్రసిడెంట్‌గా, ప్రస్తుతం రాష్ట్ర టిపిసిసి మైనార్టీసెల్ కోఆర్డినేటర్‌గా, శామీర్‌పేట మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులుగా ఎండి ముజీబ్ కొనసాగుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే శామీర్‌పేట మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎండి ముజీబ్ రాష్ట్ర హాజ్ కమిటీ నూతన మెంబర్‌గా అధికారికంగ నియమితులు కావటం పట్ల శామీర్‌పేట మండల, మూడుచింతలపల్లి మండలాల కాంగ్రెస్ నాయకులు, పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, జిల్లా నాయకులు ఎం.మహేందర్‌యాదవ్, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు వి.అశోక్, శామీర్‌పేట గ్రామ మాజీ సర్పంచు బి.కిషోర్‌యాదవ్, గ్రామ కాంగ్రెస్ నాయకులు ఎం.అంజనేయులు, బి.ప్రభాకర్, పలువురు నాయకులు ఎండి ముజీబ్‌ను సన్మానించి అభినందించారు. మేడ్చల్ ఎబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జి.వేణుగోపాల్‌రెడ్డి ఎండి ముజీబ్‌ను సన్మానించి అభినందించారు. అదే విధంగ మూడుచింతలపల్లి మండల వైస్‌ఎంపిపి ఎం.శ్రీనివాస్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి.నర్సింలుయాదవ్, పలువురు మండల కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర హాజ్ కమిటీ నూతన మెంబర్ ఎండి ముజీబ్‌ను సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగ రాష్ట్ర హాజ్ కమిటీ మెంబర్‌గా నియమితులైన ఎండి ముజీబుద్దీన్ మాట్లాడుతూ రాష్ట్ర హాజ్ కమిటీ మెంబర్‌గా నియమించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డికి, సహకరించిన ప్రజాప్రతినిధులకు, కాంగ్రెస్ పార్టీ నాయకులందరికి ఆయన దన్యవాదాలు తెలియజేశారు.



రాష్ట్ర హాజ్ కమిటీ మెంబర్‌గా ఎండి ముజీబుద్దీన్ (ముజీబ్) నియమితులు కావటంతో సన్మానించిన శామీర్‌పేట మండల కాంగ్రెస్ నాయకుల దృశ్యం



శివస్వాములకు అన్నదానానికి ఆర్థిక సాయం చేస్తున్న దృశ్యం

## వైస్ ఎంపిపి రూ.10 వేల ఆర్థిక సాయం

**కడ్తాల్, మార్చి 06 ప్రభాతవార్త :** మహాశివరాత్రి సందర్భంగా శివస్వాముల పడిపూజ కార్యక్రమంలో అన్నదానానికి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్టు క్వింటాల్ సన్నబియ్యం అందిస్తున్నట్లు ట్రస్టు చైర్మన్, కడ్తాల్ జడ్పీటిసి జర్పుల దశరథ్ నాయక్ తెలిపారు. పడిపూజ కార్యక్రమంలో అన్నదానం చేస్తే సాక్షాత్తు శ్రీ పరమశివుని దర్శించుకున్నట్లేనని తెలిపారు. అనంతరం పడిపూజ పూర్తి చేసుకుని శ్రీశైలం బయలుదేరుతున్న శివస్వాములకు వైస్ ఎంపిపి ఆనంద్ రూ 10 వేలు ఆర్థిక సహాయాన్ని జడ్పీటిసి దశరథ్‌నాయక్ చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో మహేష్, గణేష్, సత్యం, లక్ష్మయ్య, శివస్వాములు నాయకులు పాల్గొన్నారు.

## అన్నదానం మహాగొప్పది : ఎమ్మెల్యే



కీసరగుట్టలో అఖిల భారత వంశరాజ్ అన్నదాన సత్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

**కీసర, మార్చి6, ప్రభాతవార్తః** అన్ని దానాల్లో కెల్ల అన్నదానం మహా గొప్పదని మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. బుదవారం కీసరగుట్టలో అఖిల భారత వంశరాజ్ అన్నదాన సత్రం నిర్మాణ కమిటీ ఆద్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి అఖిల భారత వంశరాజ్ సంఘం వారి ఆద్వర్యంలో అన్నదానం నిర్వహించడం చాలా గొప్ప విషయమన్నారు. ఈ సందర్బంగా వంశరాజ్ సంఘం నాయకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో జడ్పి వైస్ చైర్మన్ బెస్త వెంకటేష్, అఖిల భారత వంశరాజ్ అన్నదాన సత్రం నిర్వహణ కమిటీ అధ్యక్షులు మల్లేష్ మల్లేష్, ప్రధాన కార్యదర్శి చిటికెల క్రిష్ణయ్య వంశరాజ్, తిరుపతి వంశరాజ్, తెలంగాణ రాష్ట్ర వంశరాజ్ సంఘం ఉపాధ్యక్షులుల పాయసం గోపాల్, నాయకులు చిన్న క్రిష్ణ, వేణు, నిరంజన్, శ్యామల, శంకర్ వంశరాజ్, రాజు వంశరాజ్, రాజేష్ వంశరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి ఉత్సవాలకు శైవక్షేత్రాలు ముస్తాబు



ఎదులాబాద్‌లోని శ్రీభ్రమరాంబ మల్లికార్జునస్వామి దేవాలయం

**ఘట్‌కేసర్, మార్చి 6, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌లోని శ్రీబ్రమరాంబిక మల్లికార్జునస్వామి దేవాలయంలో మహాశివరాత్రి ఘనంగా జరుగనుంది. ఆలయ ధర్మకర్తలు కంట్లం వంశస్తుల ఆధ్వర్యంలో శివరాత్రి వేడుకలకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ఈనెల 8న ఆలయంలో అభిషేకాలు, అర్చనలు, వడపతి చంద్రశేఖర్ చేతుల మీదుగా సాయంత్రం భ్రమరాంబికా మల్లికార్జునులస్వామి కళ్యాణ మహోత్సవం, ప్రస్తాయము కొట్నము కార్యక్రమం, భద్రకాళీ వీరభద్ర స్వామి పూజ, రాత్రి లింగోద్భవ కాలమున రుద్రాభిషేకం, అగ్నిగుండాల కార్యక్రమం ఈనెల 9న భక్తులకు తీర్థ ప్రసాద వితరణ మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరుగుతుందని ఆలయ ధర్మకర్త కంట్లం చెన్నప్ప తెలిపారు. శివరాత్రి ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

## కండ్లకోయలో ఉమా మహేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట



కండ్లకోయలో స్వామి వారికి పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

**మేడ్చల్, మార్చి 6. ప్రభాతవార్త ః** గుండ్లపోచంపల్లి మున్సిపాలిటి పరిధి కండ్లకోయలో శ్రీ ఉమా మహేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గత మూడు రోజులుగా ప్రత్యేక పూజలు, హోమాలు జరిపి బుధవారం స్వామి వారి విగ్రహ ప్రతిష్టతో పాటు సీతా రాముల విగ్రహం, నవగ్రహల ప్రతిష్ట చేశారు. కార్యక్రమంలో భాగంగా స్వామి వారి కళ్యాణం, పూర్ణాహుతి జరిపి మొక్కులు తీర్చుకున్నారు. ఈ ఉత్సవంలో మేడ్చల్ ఎమ్మెల్యే మ ల్లారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. కార్యక్రమంలో గుండ్లపో చంపల్లి మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ ప్రభాకర్, కౌన్సిలర్లు జైపాల్‌రెడ్డి, బాల్‌రాజ్, పెంటయ్య, వీణ సురేందర్ గౌడ్, హంసరాణి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్ గౌడ్, జనార్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

## పది పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎంఈవో

**మేడ్చల్, మార్చి 6. ప్రభాతవార్త ః** పదో తరగతి పరీక్షల కోసం కేటాయించిన పరీక్ష కేంద్రాల పాఠశాలను బుధవారం మేడ్చల్ ఎంఈఓ వసంత సందర్శించారు. త్వరలో ప్రారంభం కానున్న పరీక్షలకు కేంద్రాల్లో ఏర్పాట్లను ఈ సందర్భంగా ఎంఈఓ పరిశీలించారు. అందులో భాగంగా మేడ్చల్ ఏర్పాటు చేసిన 12 పరీక్ష కేంద్రాల్లో నూతనంగా ఎంపికైన మేడ్చల్‌లోని ఎస్ఎస్‌జీ ఉన్నత పాఠశాల, డబిల్‌పూర్‌లోని నాజరేన్ పాఠశాలను సందర్శించి తనిఖీ చేశారు. ఏర్పాట్ల విషయాలను అడిగి తెలుసుకుని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్‌జీ పాఠశాల ప్రిన్సిపల్ రాధాకృష్ణ, నాజరేన్ పాఠశాల ప్రిన్సిపల్ ఆశీర్వాదం పాల్గొన్నారు.



పాఠశాలను సందర్శించిన వసంత